తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను
96428 44456 | 97050 43131

శుక్రవారం నవంబర్ 21 2025 | సంపుటి :03 | సంచిక :141 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం



## 27మంది మంత్రులు కూడా ప్రమాణం
## ప్రమాణం చేయించిన గవర్నర్
## హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

పాట్నా,నవంబర్ 20(ఆర్ఎన్ఎ): బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం..


మిగతాది 2లో

## తిరుచానూరు ఆలయాన్ని సందర్శించిన
# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


2లో

## ఐ-బొమ్మ రవి తొలిరోజు కస్టడీ.. బ్యాంక్ లావాదేవీలపై ఆరా

నెట్‌వర్క్, ఇంటర్నెట్ సోర్స్‌లపై విచారించారు.
రవిపై ఫారెనర్స్ యాక్ట్ సెక్షన్‌ను కూడా జోడించారు.
ఎన్ఆర్ఈ, క్రిప్టో కరెన్సీ, వ్యాలెట్లు, బ్యాంక్ ఖాతాలపై విచారణ చేశారు.
వెబ్‌సైట్, ఐపీ అడ్రస్ సర్వర్లపైనా దృష్టి పెట్టారు.

## 'మేధావి' ఉగ్రవాదులు మరింత ప్రమాదకరం: 'సుప్రీం'లో పోలీసుల వాదన


2లో

దిల్లీలో 2020లో జరిగిన అల్లర్లకు సంబంధించి నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితరుల బెయిల్ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు.

# దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ

### కేంద్రమంత్రికి సిఎం రేవంత్ సూచన
### పరిశీలిస్తామన్న మంత్రి ప్రహ్లాద్ జోషి



దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తక్షణ అఫిడవిట్ కోరుతూ..
# కడియం, దానంకు స్పీకర్ నోటీసులు

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై వివరణ కోరుతూ.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ మరోసారి నోటీసులు ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా.. పేజి 2లో



## తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: మంత్రి నాదెండ్ల



దగుంటూరు: ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. పేజి 2లో

# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

విజన్ ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చు
2వ రోజు కుప్పం నియోజకవర్గ పర్యటన
కస్తూర్బా, గురుకుల పాఠశాలల సందర్శన
విద్యార్థులతో కలిసి ఆటోలో భోజనం
ఎన్టీఆర్, కలామ్, చంద్రబాబులను స్ఫూర్తిగా తీసుకోండి
క్రీడల్లో రాణించేవారికి ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం


2లో

## గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం


2లో

## టీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి.. ఇప్పుడు రేవంత్ ఏం చేస్తారో?: బండి సంజయ్


2లో

## కేటీఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట: హరీశ్‌రావు


2లో

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లతో భద్రతా బలగాలు పెద్ద విజయం సాధించాయి: ఏపీ డీజీపీ


2లో

తెలుగు-వెలుగు

శుక్రవారం నవంబర్ 21 2025

# సంపాదకీయం

## బిహార్ తీర్పు ఏ మార్పులకు సంకేతం

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మీరు ఎలా పరిగణిస్తున్నారు? దేశ రాజకీయాలలో రాబోయే మార్పుల స్వరూప స్వభావాలకు చిహ్నంగానా? బిహార్ ఓటర్ల తీర్పును మీరు అలా చూడాలనే మీడియా అభిలషిస్తోంది సుమా! చకితపరిచిన, అదరగొట్టిన ఆ ప్రజా తీర్పు కేవలం ఒక రాష్ట్ర ప్రజల తీర్పు మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ జైత్రయాత్ర పునరారంభానికి ఒక నాంది కూడా. ఇదిగో, ఈ సానుకూల కథనానికి ఒక విరుద్ధ దృక్కోణం కూడా ఉన్నది: ఎన్నికలు అర్థం పర్థం లేనివి. ఎన్నికలలో పాల్గొని, దగాకోరు ఎన్నికలకు శాసనసమ్మతి కల్పించడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వ నిరంకుశాధికార పాలనను మీరు సవాల్ చేయలేరని బిహార్ నిరూపించింది. ఈ రెండు అభిప్రాయాలలో సత్యమూ ఉన్నది, కట్టుకథా ఉన్నది. రాజకీయ వాస్తవికత గురించి విస్తృత, దీర్ఘకాలిక, లోతైన అవగాహనపైనే ఈ సత్యాసత్యాలు ఆధారపడి ఉన్నాయి.2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం దేశ రాజకీయ ప్రస్థానంలో 'బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఒక ముఖ్యమైన మలుపు' అన్న భావనకు మూడు అంచనాలు ప్రాతిపదికగా ఉన్నాయి: ఒకటి%- ఆ తీర్పు అనూహ్యమైనదిబీ రెండు- ప్రబల రాజకీయ ధోరణులను విచ్ఛిన్నం చేసిందిబీ మూడు-ఆగామి రాజకీయ పరిణామాలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ మూడూ సందేహాస్పదమైనవే. నిశితంగా పరిశీలిద్దాం. తొట్ట తొలుత మనం గుర్తించవలసిన వాస్తవం: బిహార్ రాజకీయ ప్రస్థానం విశాల భారతదేశానికి కాదు కదా, ఇరుగు పొరుగు హిందీ రాష్ట్రాల రాజకీయ ప్రస్థానానికి కూడా ప్రాతినిధ్యం వహించదు. ఉత్తర భారతావనిలో ఒక సమస్థాయి భాగస్వామితో పొత్తు పెట్టుకోవడానికి బీజేపీకి తప్పనిసరి అయిన ఏకైక రాష్ట్రం బిహార్. ఆ రాష్ట్రంలోని రాజకీయాల వైచిత్రి పొరుగు రాష్ట్రమైన జార?ండ్‌లోనే ఏ మాత్రమూ ప్రతిబింబించదు. ఇక బెంగాల్‌ను బిహార్ ధోరణులు ప్రభావితం చేయడమనేది జరగని మాటబీ రెండు- బిహార్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు గత ఏడాది లోక్‌సభ ఎన్నికల ఫలితాలను తారుమారు చేయలేదు. బిహార్‌లో ఎన్డీఏ తన ప్రాబల్యాన్ని కొనసాగించింది. 174 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఎన్డీఏ, ప్రత్యర్థి కూటమి మహాగఠ్ బంధన్ (ఎమ్‌జీబీ)పై 8 శాతం ఓట్ల ఆధిక్యతతో తిరుగులేని ముందంజలో ఉన్నది. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల తుది ఫలితాలు ఆ ఆధిక్యతను మరింతగా పెంచాయేకానీ ఏ మాత్రమూ తగ్గించలేదు. రాష్ట్ర శాసనసభలోని 243 సీట్లలో 202 సీట్లను కైవసం చేసుకోవడమనేది నమ్మశక్యంగా కనిపించనప్పటికీ ఎమ్‌జీబీపై 1.2 శాతం పాయింట్ల అదనపు ఓట్ల ఆధిక్యత మూలంగానే అంత అత్యధిక సంఖ్యలో సీట్లను ఎన్డీఏ గెలుచుకోగలిగింది. లోక్‌సభ ఎన్నికల అనంతరం జరిగిన హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిపక్షాలు ఘోరంగా ఓడిపోయాయి. ఈ దృష్ట్యా బిహార్‌ను ఆ రాష్ట్రాల సరసన చేర్చకూడదు.

బిహార్ రాజకీయాల మౌలిక వాస్తవాలను అర్థం చేసుకున్నవారికి అసెంబ్లీ ఎన్నికల తీర్పు ఊహించనిదేమీ కాదు. 2005 నుంచీ మూడు ప్రధాన పార్టీల- ఆర్‌జేడీ, జేడీ(యూ), బీజేపీ-లలో రెండు పార్టీల సంకీర్ణం, (2020లో మినహా) మంచి మెజారిటీతో గెలుస్తూ వస్తున్నది. సాధారణ వాస్తవం ఏమిటంటే ప్రత్యర్థి ఎమ్‌జీబీ కంటే ఎన్డీఏ చాలా పెద్ద రాజకీయ సంకీర్ణం. గత అసెంబ్లీ ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల శాతాన్ని బట్టి చూస్తే ఎన్డీఏకు 5 పాయింట్ల ఆధిక్యత ఉన్నది. ఎన్డీఏ సామాజిక సంకీర్ణం కూడా ఎమ్‌జీబీ సామాజిక సంకీర్ణం కంటే చాలా పెద్దది. 32 శాతంగా ఉన్న ఎమ్‌జీబీ ప్రధాన మద్దతుదారులు (ముస్లింంయాదవ్), ఎన్డీఏకు 28 శాతం ప్రధాన మద్దతుదారులైన (అగ్రకులాలుం కుర్మీంకుష్వాహంబనియా/తెలింపాశ్వాన్) సామాజిక వర్గాల కంటే అధికమే. అయితే ఎమ్‌జీబీకి సహాయక మద్దతుదారులుగా 10శాతం (మల్లాంరవిదాసింతన్తి / పాన్) సామాజిక శ్రేణుల జన సంఖ్య, ఎన్డీఏ వైపు మొగ్గే 20 శాతం హిందూ ఈబీసీల కంటే తక్కువ. అంతేకాకుండా ఆ పదిశాతం సామాజిక శ్రేణులలో విధిగా ఎమ్‌జీబీకే ఓటు వేసే నిబద్ధత కూడా తక్కువే.

ఎన్డీఏకు మొదటి నుంచీ అనుకూలతలు ఉన్నాయనేది స్పష్టం. సామాజిక సమీకరణాలను మార్చడం లేదా సమస్త కులాల వారినీ ఆకట్టుకునే విధంగా ప్రభావదాయక ప్రచారాన్ని నిర్వహించడం ద్వారా పరిస్థితులను తనకు అనుకూలం చేసుకునే విషయంలో ఎమ్‌జీబీకి మరింత బరువు బాధ్యతలు ఉన్నాయి. ఈ దిశగా ప్రతిపక్ష కూటమి కొన్ని ప్రయత్నాలు చేయక పోలేదు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వోద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే చాలా ఆలస్యంగా ఇచ్చిన ఆ హామీలు చాలా స్వల్ప ప్రభావాన్ని మాత్రమే చూపాయి. వివిధ పెన్షన్ పథకాల కింద చెల్లించే మొత్తాలను పెంచడమే కాకుండా విద్యుత్ చార్జీలను తగ్గించడంతో పాటు ప్రతి మహిళకు రూ.10 వేలు చెల్లించడం ఎన్డీఏ విజయానికి విశేషంగా దోహదం చేసింది. ముఖ్యమంత్రి నితీశ్కుమార్ తొలుత అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళా ఓటర్లను తిరుగులేని మద్దతుదారులుగా చేసుకోవడానికి చేసిన వివిధ ప్రయత్నాలు కూడా బాగా కలిసివచ్చాయి. ఈ వాస్తవాలతో పాటు నితీశ్‌కుమార్ విషయంలో ప్రభుత్వ వ్యతిరేకత తక్కువగా ఉండడం కూడా ఎన్డీఏ ఘన విజయానికి దోహదం చేసింది.

రాష్ట్రీయ జనతాదళ్, కాంగ్రెస్ ప్రతి విషయంలోనూ విఫలమయ్యాయని, బీజేపీ చాలా నైపుణ్యంతో వ్యవహరించిందని మనం భావించనవసరంలేదు. తీర్పు కలిగించిన విస్మయం, దిగ్భ్రాంతి మీడియా కల్పించినవే. ఎన్డీఏ సర్కార్ మళ్లీ గెలవడంపై పలువురు విమర్శకులకు కలిగిన దిగ్భ్రాంతి సరైన ప్రతిస్పందన కాదని నేను భావిస్తున్నాను. బిహార్ పరిణామాలను సుదూర ప్రదేశాలలో ఉండి, సామాజిక మాధ్యమాల ద్వారా గమనిస్తున్న వారికి ఎమ్‌జీబీ ముందంజలో ఉన్నదనేది తప్పుడు భావనే అని చెప్పి తీరాలి. సరే, బిహార్ ఎన్నికల అంతిమ ఫలితం అనుమానాలకు తావిచ్చింది. ఈసీఐ తీరుతెన్నులలో లోపించిన విశ్వసనీయత, పాలక కూటమికి సానుకూలంగా ఎన్నికల ఫలితం ఉండేలా చేసేందుకు ప్రయత్నించడం మొదలైన కారణాలు ఆ అనుమానాలకు తావిచ్చాయి. ఆ సందేహాలతోనే కొన్ని వర్గాలు ఇప్పటికే ఎన్నికల బాయ్‌కాట్‌కు పిలుపునిచ్చాయి.

నిష్పాక్షికత లోపించిన ఎన్నికలు, మోసపూరిత ఎన్నికల మధ్య భేదాన్ని చూడవలసిన అవసరమున్నది. మన దేశంలో ఎన్నికలు ఇంకెంత మాత్రం నిష్పాక్షికంగా జరగడం లేదనడంలో సందేహం లేదు. ఎన్నికలలో పోటీ చేస్తున్న వారందరికీ సమాన అవకాశాలు కల్పించడం జరగడమే లేదు అందుకు బిహార్ ఎన్నికలే సమృద్ధమైన రుజువులు సమకూరుస్తున్నాయి. వ్యవస్థీకృత పక్షపాతం, ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణతో తొలుత 68 లక్షల ఓటర్ల పేర్లు, ఆ తరువాత అదనంగా మరో 24 లక్షల మంది ఓటర్లను తొలగించడమే అందుకు నిదర్శనం. ఎన్నికల నిబంధనావళిని పాలక కూటమి భాగస్వామ్య పక్షాలు ఉల్లంఘిస్తున్నప్పటికీ ఈసీఐ ఏ విధంగాను ఆక్షేపించలేదు. మతతత్వ ప్రచారం, అక్రమ వలసదారుల స్వాభిప్రాయబద్ధమైన ఆరోపణలు, పోలింగ్‌కు ముందు ప్రతి మహిళా ఓటరుకు రూ.10వేలు ఇవ్వడం, ఓటర్లను తీసుకురావడానికి ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైళ్లను బీజేపీ నడపడం మొదలైన వాటిని ఇందుకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. పత్రికలు, ప్రసార సాధనాలపై పాలక కూటమికి అసాధారణ నియంత్రణతో పాటు అపార ఆర్థిక వనరులు ఉండడం చూస్తే ఈ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎందుకు జరగడం లేదో అర్థమవుతోంది. ఇటువంటి పరిస్థితులలో కూడా ప్రతిపక్షాలకు అసలు విజయావకాశాలు లేవని చెప్పలేం. అయితే అవి దుస్సాధ్యమైన కార్యాన్ని సాధించేందుకు కృతనిశ్చయంతో పూనుకోవలసి ఉన్నది. ఓటింగ్ సరళిని నేర్పుగా అనుకూలం చేసుకోవడం, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో జోక్యం చేసుకోవడం మొదలైనవన్నీ ఎన్నికల వంచనే. పోలింగ్‌లో పాల్గొన్న మొత్తం ఓటర్ల సంఖ్యను ఆలస్యంగా వెల్లడించడం, పోస్టల్, ఈవీఎమ్ ఓట్ల మధ్య వ్యత్యాసాలు, ఓటర్ జాబితాల నుంచి అత్యధిక ఓటర్ల తొలగింపు మొదలైనవాటిని అందుకు రుజువులుగా చూపవచ్చు. అయితే ఈ అక్రమాలకు గట్టి సాక్ష్యాధారాలు లేవు. ఈ కారణంగా ఎన్నికల వంచన జరిగిందని ఘంటాపథంగా చెప్పేందుకు బిహార్‌ను నిదర్శనంగా చెప్పలేము. ప్రతిపక్షాలు ఘోరంగా ఓడిపోయాయి. భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని ఆరాటపడుతున్నవారికి ఇది ఒక పెద్ద విఘాతమే. అయితే భవిష్యత్తు నిరాశాజనకంగా ఉన్నదని భావించనవసరం లేదు. పశ్చిమ బెంగాల్లో జరగనున్న ఎన్నికలు ఎన్నికల నైతికతకు మెరుగైన పరీక్షగా భావించవచ్చు. దేశ రాజకీయాలలో రాబోయే మార్పులకు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిజమైన సంకేతాలు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం

మొదటి పేజీ తరువాయి

**గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం**

**సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు**

న్యూఢిల్లీ,నవంబర్20(ఆర్ఎన్ఎ): గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

మొదటి పేజీ తరువాయి



క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని, దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. విజన్ తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చని, కష్టపడకుండా విజయం రాదని ఆమె స్పష్టం చేశారు.

2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు. ఆమె కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్భా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని, వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.

పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని నారా భువనేశ్వరి సూచించారు. ఆటపాటతో పాటు కెరీర్ పైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారని తెలిపారు. చంద్రబాబు గారు చిన్నతనంలో ఆరు కిలోమీటర్లు నడిచి స్కూల్ కు వెళ్లేవారని, తనకు తల్లిదండ్రులే స్ఫూర్తి అని, చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మి ఆ తర్వాత చదువుకునేవారని తెలిపారు.

ఎంతోమంది తల్లిదండ్రులు స్తోమత లేకపోయినా తమ శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారని, వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కస్తూర్భా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.

విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక భాద్యత నేర్పించి, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. తన చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేదని, ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌కు తన అభినందనలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకమన్నారు.

నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయని, టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారని తెలిపారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమని, చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలని అన్నారు. పిల్లల ఆసక్తిని గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. నారా లోకేష్ ప్రజాసేవలో బిజీగా ఉండటంలో తమ మనుమడు దేవాన్ష్ చదువు, క్రీడల విషయాలు బ్రాహ్మణి స్వయంగా చూసుకుంటుందని, అప్పట్లో చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో లోకేష్ పెంపకం బాధ్యత తానే తీసుకున్నానని నారా భువనేశ్వరి తెలిపారు.

## తిరుచానూరు ఆలయాన్ని సందర్శించిన

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మొదటి పేజీ తరువాయి

తిరుచానూరు: తిరుమల పర్యటనకు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్రపతికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వీరబ్రహ్మం, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ తదితరులు ఆలయ సంప్రదాయం ప్రకారం.. ఘనస్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

# ఐ-బొమ్మ రవి తొలిరోజు కస్టడీ.. బ్యాంక్ లావాదేవీలపై ఆరా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఐ-బొమ్మ కేసులో అరెస్టయిన ఇమంది రవి మొదటి రోజు కస్టడీ ముగిసింది. ఆరు గంటలపాటు సీసీఎస్ పోలీసులు ప్రశ్నించారు. అతడి బ్యాంక్ లావాదేవీలపై ఆరా తీశారు. నెట్‌వర్క్, ఇంటర్నెట్ సోర్స్‌లపై విచారించారు. రవిపై ఫారెనర్స్ యాక్ట్ సెక్షన్‌ను కూడా జోడించారు. ఎన్ఆర్ఈ, క్రిప్టో కరెన్సీ, వ్యాలెట్లు, బ్యాంక్ ఖాతాలపై విచారణ చేశారు. వెబ్‌సైట్, ఐపీ అడ్రస్ సర్వర్లపైనా దృష్టి పెట్టారు. ఐబొమ్మ వెబ్‌సైట్ నడిపేందుకు రవి పలు ఐపీ అడ్రస్‌లు మార్చినట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటికే పలు కీలక ఆధారాలు రాబట్టిన పోలీసులు.. అతడిని మరో నాలుగు రోజుల పాటు విచారించనున్నారు.

# 'మేధావి' ఉగ్రవాదులు మరింత ప్రమాదకరం: 'సుప్రీం'లో పోలీసుల వాదన

మొదటి పేజీ తరువాయి

మేధావులు ఉగ్రవాదులుగా మారితే.. క్షేత్రస్థాయిలోని వారికన్నా మరింత ప్రమాదకరంగా తయారవుతారని దిల్లీ పోలీసులు సుప్రీం కోర్టులో వాదించారు. డాక్టర్లు, ఇంజినీర్లు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం ఇప్పుడు ఓ ట్రెండ్‌గా మారిందన్నారు. దిల్లీలో 2020లో జరిగిన అల్లర్లకు సంబంధించి నిర్బంధంలో ఉన్న ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్ తదితరుల బెయిల్ పిటిషన్లను తీవ్రంగా వ్యతిరేకించారు. వారికి బెయిల్ ఇవ్వొద్దని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్.వి.అంజరియాలతో కూడిన 'సుప్రీం' ధర్మాసనాన్ని కోరారు.

పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), జాతీయ పౌరసత్వ పట్టిక (ఎన్ఆర్సీ)లకు వ్యతిరేకంగా 2020లో దిల్లీలో జరిగిన నిరసనలు హింసాత్మకం కావడంతో 53 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ అల్లర్లకు సూత్రధారులుగా పేర్కొంటూ ఉమర్ ఖాలిద్, శర్జీల్ ఇమామ్, గుల్ఫిషా ఫాతిమా, మీరాన్ హైదర్, రహమాన్ తదితరులపై ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద, అప్పటి ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి ఐదేళ్లుగా నిర్బంధంలో ఉంచిన సంగతి తెలిసిందే.

నిందితుల వల్లే ఈ కేసులో జాప్యం జరిగిందని, దీన్ని వారు తమకు అనుకూలంగా మలుచుకోలేరని దిల్లీ పోలీసుల తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు 'సుప్రీం' ధర్మాసనం ఎదుట వాదించారు. 'సీఏఏ'కు వ్యతిరేకంగా ఇమామ్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని ఆరోపిస్తూ.. సంబంధిత వీడియోలను చూపించారు. ఇమామ్ ఓ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ అని పేర్కొంటూ.. "ఈ రోజుల్లో ఓ ట్రెండ్ నడుస్తోంది. వైద్యులు, ఇంజినీర్లు తమ పనులు చేయడం లేదు. దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు" అని వ్యాఖ్యానించారు.

"ఇవి సాధారణ నిరసనలు కావు. హింసతో కూడుకున్నవి. అంతర్జాతీయ మీడియాలో కవరేజీ కోసం.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత పర్యటనను వాడుకున్నారు. ఆందోళనల మాటున ప్రభుత్వాన్ని మార్చడమే వారి అంతిమ ఉద్దేశం. ఆర్థిక విధ్వంసం, దేశవ్యాప్తంగా గందరగోళాన్ని సృష్టించడమే వారి లక్ష్యం. మేధావులు అని అనిపించుకునే వాళ్లు క్షేత్రస్థాయి ఉగ్రవాదుల కన్నా ప్రమాదకరమైనవారు" అని రాజు అన్నారు. బుధవారం సైతం ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. ఇది కేవలం సీఏఏకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం కాదని, సమాజాన్ని మత ప్రాతిపదికన విభజించే ప్రయత్నమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు.

# టీఆర్ ప్రాసిక్యూషన్‌కు అనుమతి.. ఇప్పుడు రేవంత్ ఏం చేస్తారో?: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%) ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతించిన నేపథ్యంలో ఇప్పుడు కాంగ్రెస్ ఏం చెబుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు. "భాజపా, భారత రాష్ట్ర సమితి ఒకటే అని విమర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడేం సమాధానం చెబుతారు? ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వొద్దనే సీఎం కోరుకున్నారు. అవినీతిపరుల ఆస్తులు జప్తు చేస్తానని గతంలో ఆయన అన్నారు. ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చారు కదా.. సీఎం ఏం చేస్తారో చూడాలి." అని బండి సంజయ్ అన్నారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ రూ.కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లతో భద్రతా బలగాలు పెద్ద విజయం సాధించాయి: ఏపీ డీజీపీ

మొదటి పేజీ తరువాయి

రంపచోడవరం: రాష్ట్రం, దేశంలో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోందని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా అన్నారు. ఇటీవల మావోయిస్టుల ఎన్‌కౌంటర్ జరిగిన నేపథ్యంలో రంపచోడవరంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు.

"మారేడుమిల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లతో భద్రతా బలగాలు పెద్ద విజయం సాధించాయి. హిడ్మా మడ్వి, టెక్ శంకర్ సహా 13 మంది మావోయిస్టులు మృతిచెందారు. రాష్ట్రంలో 50 మంది వరకు మావోయిస్టులను అరెస్ట్ చేశాం. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా తీర్చిదిద్దుతాం. భద్రతా బలగాలు సాధించిన విజయానికి వారిని అభినందిస్తున్నా" అని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా అన్నారు.

# తక్షణ అఫిడవిట్ కోరుతూ.. కడియం, దానంకు స్పీకర్ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై వివరణ కోరుతూ.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ మరోసారి నోటీసులు ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా.. సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ కొనసాగుతోంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం మరింత గడువు కావాలని స్పీకర్‌ను కోరారు. ఇవాళ్టితో 8 మంది ఎమ్మెల్యేలకు చెందిన పిటిషన్లపై విచారణ పూర్తి కానుండటంతో మిగతా ఇద్దరికీ స్పీకర్ మరోసారి నోటీసులిచ్చారు. తన నోటీసులకు తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని అందులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయిన ఎమ్మెల్యేలకు సంబంధించి న్యాయసలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత స్పీకర్ తన నిర్ణయం ప్రకటించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. నాలుగువారాల్లోగా ఈ కేసులో నిర్ణయం ప్రకటించాల్సి ఉన్నందున సభాపతి విచారణను వేగవంతం చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
శుక్రవారం నవంబర్ 21 2025

# రాజశేఖర్ హంతకులకు జీవిత ఖైదు తప్పదు

- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ తదితర అధికారుల బృందం
- రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ. 4.12 లక్షల చెక్కు అందజేత
- ఇలాంటి నరహంతకులను ఎట్టి పరిస్థితిలో వదిలిపెట్టం
- ఎల్లంపల్లి సంఘటనను ముఖ్యమంత్రిని స్థితికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం
- హైదరాబాద్ లో ఎర్ర రాజశేఖర్ కుటుంబానికి రూ.50 లక్షల విలువైన డబల్ బెడ్ రూమ్ ఇస్తాం
- బాధిత కుటుంబానికి ఐదు ఎకరాల భూమిని ఇస్తాం
- రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్, ఆడియో సరిత, ఏసిపి లక్ష్మీనారాయణ తదితరులు
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో కదిలిన ప్రభుత్వ యంత్రాంగం
- సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు నియోజకవర్గ దళితుల తరపున కృతజ్ఞతలు తెలిపిన "జాంగారి రవి"







ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ ను అత్యంత ఘోరంగా హత్య చేసిన హంతకులకు భవిష్యత్తులో జీవిత ఖైదు ఎట్టి పరిస్థితుల్లో తప్పదని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి శంషాబాద్ అడిషనల్ డీసీపీ పూర్ణచందర్ అదేవిధంగా షాద్ నగర్ ఆర్డీఓ సరిత, ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్ కుమార్ తదితర బృందం సభ్యులు రాజశేఖర్ కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. గ్రామానికి వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాజశేఖర్ భార్య ఎర్రవాణి, తండ్రి మల్లేష్ చేతులకు రూ 4.12 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంత ఘోరమైన సంఘటన జరగడం సభ్య సమాజం తల దించుకోవాలని ఆయన అన్నారు. ప్రేమించిన పాపానికి అతని అన్నను పాశవితంగా హత్య చేయడం ఇది ప్రపంచంలో ఎవరు కనివిని ఎరుగలేదని ఇంతటి అవమానకరమైన ఘటన మరొకటి లేదని చైర్మన్ బక్కి వెంకటయ్య మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ఘోరంగా హత్య చేసి దహనం చేయడం వల్ల ఈ సంఘటన తెలిసి ఎంతో హృదయ విదారకంగా తన గుండెలు బరువెక్కాయని అన్నారు. సమాజంలో మానవతావాదులు మేధావులు విజ్ఞులు ప్రజాసంఘాలు మీడియా ప్రతినిధులు ప్రతి ఒక్కరు ఈ ఘటనలను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామానికి వచ్చి రాజశేఖర్ కుటుంబ పరిస్థితిని చూస్తే తనకు ఎంతో బాధ కలుగుతుందని ఇంత దౌర్భాగ్య పరిస్థితిలో ఈ కుటుంబం ఉండడం చూస్తే దళితులు ఎంత దిగజారిన బతుకులు బతుకుతున్నారు తనకు అర్థమవుతుందని అన్నారు. రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా హైదరాబాద్ లో అవసరమైతే 50 లక్షల విలువైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లును అందజేస్తామని, అదేవిధంగా ఐదు ఎకరాల భూమిని అందజేస్తామని, ఆర్థికంగా ఉద్యోగపరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పరువు హత్యలు అలాంటి సంఘటనలు కొన్ని జరుగుతున్నాయని ఇది బాధాకరమని స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్న ఇంకా ఇలాంటి జాడ్యం కనిపించడం బాధాకరమన్నారు.

### అధికారులరా భద్రత కల్పించండి

గ్రామంలో ఇంత పేదరికం అనుభవిస్తున్న రాజశేఖర్ కుటుంబానికి అధికారులు అండగా నిలబడాలని జిల్లా కలెక్టర్ అదేవిధంగా పోలీస్ శాఖలను ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. హైదరాబాద్ రాజధానికి ఇంత చెరువులో ఉన్న ఈ గ్రామాల్లో పరిస్థితి చూస్తుంటే ఆవేదన కలుగుతుందని ఇలాంటివారికి ప్రభుత్వ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందుతాయని చైర్మన్ హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ గ్రామంలో వారికి నిందితుల నుండి పూర్తి భద్రత కల్పించాలని సూచించారు. రాజశేఖర్ ను హత్య చేసిన నిందితులను ప్రభుత్వం వదిలిపెట్టబోదని ముఖ్య మంత్రితో మాట్లాడి వారికి యవజీవ కరాగర శిక్ష పడేవిధంగా పూర్తిస్థాయిలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వం తరఫున ప్రత్యేకంగా స్పందించినందుకు కమిషన్ చైర్మన్ వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే శంకర్ గురువారం గ్రామాన్ని సందర్శించి అధికార యంత్రంగానికి తగు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఎస్ఎస్సి కమిషన్ సభ్యులు గ్రామానికి రావడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు జాంగారి రవి ఎమ్మెల్యేకు నియోజకవర్గ దళితుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, అడిషనల్ కలెక్టర్ చంద్ర రెడ్డి, అడిషనల్ డీసీపీ పూర్ణ చందర్, ఎస్సీ డిడి రామ రావు,ఏసీపీ లక్ష్మి నారాయణ,ఆర్డీవో సరిత, ఎంఆర్వో నాగయ్య, ఎస్సి డిడి రామరావు, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రాంబల్ నాయక్, సీఐ విజయ్ కుమార్,
కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సీనియర్ నేత బాధే పల్లి సిద్దార్థ, కాంగ్రెస్ పార్టీ ఎస్సి తాలూక యువ నేత జాంగారి రవి, ఎస్సి సెల్ సీనియర్ నేత ఎరోళ్ళ జగన్, టౌన్ ఎస్సి సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, ఎల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భవాని మల్లేష్, గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షుడు వేణు గోపాల్, రవి,పాల్గొన్నారు..

## ఆర్కే ఫుడ్ హాస్పిటలిటీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్....



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** జూబ్లీహిల్స్ 10వ రోడ్ లో నూతనంగా ఆర్కే ఫుడ్ హాస్పిటలిటీ ప్రారంభమైంది. ప్రొపరేటర్ మచిలీపట్టణం జనసేన పార్టీ ఇంచార్జ్ రామకృష్ణ ఆహ్వానం మేరకు కూకట్పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని రామకృష్ణకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పోలిబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తధితరులు పాల్గొన్నారు.

## మీ సమస్యలు తెలియ జేయండి, పరిష్కార చర్యలు చేపడతాం...
# టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి
స్థానికంగా మీ సమస్యలు తెలియ జేయండి, పరిష్కార చర్యలు చేపడతామనీ టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ అన్నారు. టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేయడానికి ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి మీ సమస్యలు తెలియ జేయండి, పరిష్కార చర్యలు చేపడతాం అని మీ కోసం బండి రమేష్ మీ ముందుకు వస్తున్నానని పేర్కొంటు గురువారం మొదట అల్లాపూర్ డివిజన్ లోని సద్దాఫ్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ పలు బస్తిలలో స్థానిక నాయకులతో కలిసి నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. నీరు, పారిశుధ్యం విద్యుత్, ఏదయిన వేధింపులు, గంజాయి అరికట్టడం, లా అండ్ ఆర్డర్ సమస్యలు, భూకబ్జాలు, వంటి ముఖ్యమైన సేవలలో సమస్యలను పరిష్కరించడానికి పాదయాత్ర చేస్తు ఇంటింటికి తిరుగుతు సమస్యలు తెలుసుకుంటు ముందడుగు వేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశ పెట్టిన పలు ప్రజాసంక్షేమ పథకాలను ప్రచారం చేస్తు ప్రజల సంక్షేమ కోసం తెలంగాణ లోని ప్రతి కుటుంబానికి, అన్నివర్గాలకు, లబ్ధిపొందేల సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామన్నారు. కాలనీల్లో సమస్యలు తెలుసుకోవడంతో పా టు, ప్రజల బాధలు వింటూ, తక్షణ పరిష్కార చర్యలు సమస్యల పై పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, జమీర్ భాయ్, షఫీ భాయ్ , లక్ష్మణ్ , మోయిజ్ భాయ్, విట్టల్ రెడ్డి ,బర్కతలి భాయ్ ,ఇలియాజ్ భాయ్ ,అడ్డు భాయ్, సాజన్ భాయ్, ఇస్మాయిల్ భాయ్ ,ఖాజా భాయ్ ,నజీర్ భాయ్ ,ముస్తఫా భాయి, షహేన్షా భాయ్, మస్తాన్ రెడ్డి అబ్దుల్లా భాయ్ ,కనకయ్య , కాలనీవాసులు, నేతలు, కార్యకర్తలు హాజరై మద్దతు తెలిపారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి దేవి నూతన ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల విరాళం...

**– దివంగత నేత మాధవరం పద్మారావు కుమారుడు మాధవరం శ్రీనాథ్ రావు అందజేత...**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీలో నిర్మాణం లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర సహిత అన్నపూర్ణేశ్వరి దేవి నూతన ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి వాస్తవ్యులు దివంగత మాధవరం పద్మారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మాధవరం శ్రీనాథ్ రావు నూతన ఆలయ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను చెక్కు రూపంలో ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామికి అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ
దైవ సేవలో భాగస్వామ్యం కావడం గొప్ప పుణ్యమనీ మాధవరం శ్రీనాథ్ కుటుంబం చేసిన ఈ మహత్తర విరాళం ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందనీ భక్తుల సహకారంతో దేవాలయాన్ని మరింత వైభవంగా రూపుదిద్దే దిశగా కృషి కొనసాగిస్తున్నాం అని అన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులు సాఫల్యంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు రాజేశ్వరరావు తెలిపారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే కార్యక్రమాలలో ప్రోటోకాల్ తప్పనిసరి ...

**– ప్రోటోకాల్ ప్రకారం ఉన్న ముఖ్య అధికారి ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రతినిధిలు తదితర శాఖల మంత్రుల ఫొటోలు ఉండాలి...**
**–బ్యానర్ రూపం ప్రదర్శిస్తూ సదరు కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత అధికారులపై ఉంటుంది, అది రాజ్యాంగ పరమైన సూచిక...**
**–బాలనగర్ మండల అధికారులు తీరూపై టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ఫైర్...**






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ కూకట్ పల్లి తహసిల్దార్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అంద చేసారు. ఈ సందర్భముగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం బాలనగర్ మండల అధికారుల తీరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా జరిగితే అక్కడ ప్రోటోకాల్ ప్రకారం ఉన్న ముఖ్య అధికారి, ప్రభుత్వం, ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రతినిధిలు, శాఖల మంత్రుల ఫొటోలు తప్పనిసరిగా ఉండాలన్నారు. అలాగే ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ ఒక బ్యానర్ రూపం ప్రదర్శిస్తూ సదరు కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత అధికారులపైన ఉందని, అది రాజ్యాంగ పరమైన సూచిక అని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, పుష్ప రెడ్డి ,ప్రవీణ్, కృష్ణ రాజ్పుత్, అరవింద్ రెడ్డి, అప్పారావు, రంగస్వామి, జమీర్ ,రాజు, శివ చౌదరి, సంధ్య రజిత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో ఎర్రవల్లి వాసుదేవరావు గురుస్వామి ఆధ్వర్యంలో భిక్షా కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం అయ్యప్ప స్వాములకు బిక్షను ఎర్రవల్లి వాసుదేవరావు గురుస్వామి సమర్పించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి స్వయంగా కార్యక్రమంలో పాల్గొని, వాసుదేవరావు స్వామితో కలిసి అయ్యప్ప భక్తులకు బిక్ష సమర్పించారు. ఈ సందర్భంగా
రాజేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ "శ్రీ అయ్యప్ప స్వామివారిపై ఉన్న భక్తి, ఆరాధనతో వారి కోరిక మేరకు ఈరోజు బిక్ష సమర్పించే భాగ్యాన్ని వాసుదేవరావు పొందార నీ ఈ సేవ ద్వారా స్వామివారి కృపాకటాక్షాలు వారికి వారి కుటుంబానికి లభించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

# బిగ్ బ్రేకింగ్..

### కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి




హైదరాబాద్: ఫార్ములా ఈ-రేసు కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించడానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఓకే చెప్పారు. నిధుల దుర్వినియోగంపై విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏసీబీ త్వరలో కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేయనుంది. విచారణ తర్వాత చార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. కేటీఆర్ ప్రజాప్రతినిధిగా ఉన్నందున్న ఆయనపై చర్యలకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల ప్రభుత్వం లేఖ రాసింది. ఆ లేఖపై గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సానుకూలంగా స్పందించారు. కేటీఆర్‌పై విచారణకు అనుమతి ఇచ్చారు.

### అందుకే గవర్నర్ అనుమతి..

కొన్ని రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటీఆర్ అరెస్ట్‌పై మీడియాతో మాట్లాడుతూ..'2018లో 'ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్'ను అమెండ్ చేశారు. ఏ మంత్రి మీద విచారణ చేయలన్నా.. విచారణకు ముందు గవర్నర్ అనుమతి తీసుకోవాలి. విచారణ తర్వాత ఛార్జ్‌షీట్ వెయ్యాలన్నా గవర్నర్ అనుమతి తీసుకోవాలి. విచారణకు ముందు గవర్నర్ అనుమతి తీసుకున్నాం. ఛార్జ్‌షీట్ ఫైల్ చేయడానికి గవర్నర్ ఆమోదం కోసం పంపించాం. 3 నెలలు అవుతున్నా గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. గవర్నర్ అనుమతి లేకుండా కేటీఆర్‌ను అరెస్ట్ చేసినా.. కేసు పెట్టినా పది నిమిషాలల్లో ఆయనకు బెయిల్ దొరుకుతుంది. కేసు నుంచి తప్పించుకోవడానికి దారి దొరుకుతుంది' అని అన్నారు..

## ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్‌కు ఘన సత్కారం

**– కూకట్‌పల్లి నేతల మర్యాదపూర్వక భేటీ.. శుభాకాంక్షలు**




**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్‌పల్లి:**
అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ్ కుమార్‌ను కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి , గొట్టిముక్కల జశ్వంత్ రావు (జీజేఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.
పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్న జెట్టి కుసుమ్ కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్ర ఇన్‌చార్జిగా ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి సంజీవరావు, మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, నాయకులు రాజేష్ గౌడ్, మాకదూమ్, రామారావు, జాన్, బాబురావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కోమురవెల్లి మల్లన్న కల్యాణం - ట్రాఫిక్ ఏర్పాట్ల సమీక్ష

**- ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్**

**గజ్వేల్ నవంబర్ 20,, తెలుగు వెలుగు**
కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి వారి కళ్యాణం, జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ గజ్వేల్ సీఐ మురళి ఎస్ఐ నీరేష్ లో తో కలిసి ట్రాఫిక్ ఏర్పాట్ల సమీక్ష నిర్వహించారు కోమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కల్యాణం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ట్రాఫిక్ ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా, రెండు




సంవత్సరాల తర్వాత సమ్మక్క-సారక్క జాతర నిర్వహణ జరుగుతుండడంతో, కొమురవెల్లి ప్రాంతంలో ఈసారి భక్తుల రద్దీ మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. ఈ నేపథ్యంలో, నేడు ట్రాఫిక్ శాఖ తరఫున కోమురవెల్లి పరిసర ప్రాంతాలను సందర్శించి ట్రాఫిక్‌కు సంబంధించిన కీలక పాయింట్లు, రద్దీ ప్రాంతాలు, వన్‌వే అవసరాలు, డైవర్షన్ ప్లాన్‌లు మరియు పార్కింగ్ స్థలాలను పరిశీలించి గుర్తించడం జరిగింది. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు అవసరమైన అదనపు బారికేడింగ్, చెక్‌పోస్టుల ఏర్పాటు, పార్కింగ్ నిర్వహణ వంటి అంశాలను అధికారులు సమగ్రంగా సమీక్షించారు.
ఈ పరిశీలనలో గజ్వేల్ సీఐ మురళి ఎస్ఐ నీరేష్ పాల్గొని ప్రాంతీయ పరిస్థితులు, అవసరమైన చర్యలను వివరించారు.కల్యాణం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేసి పూర్తి స్థాయి ట్రాఫిక్ బందోబస్తు చేపట్టనున్నట్లు ట్రాఫిక్ శాఖ తెలిపింది. కొమురవెల్లి - గుర్తించిన ట్రాఫిక్ పాయింట్లు & పార్కింగ్ ప్రాంతాలు ట్రాఫిక్ పాయింట్లు:
- చెరువు T-జంక్షన్ గోశాల Y-జంక్షన్ శ్రీ హెూటల్ చెక్‌పోస్ట్
- బస్‌స్టాండ్ చెక్‌పోస్ట్ పోలీస్ విగ్రహం బతుకమ్మ Y-జంక్షన్ పార్కింగ్ ప్రాంతాలు: శ్రీ హెూటల్ కూర్మ సత్రం
- బస్‌స్టాండ్ బతుకమ్మ బండ
- PHC తోట బావి వివిఐపి లు కు ఏర్పాటు చేశారు

# నవీన్ యాదవ్ యువస్ఫూర్తి

# జూబ్లీహిల్స్ అభివృద్ధి నాంది.. కేశవరావు..

## - కాంగ్రెస్ పెద్దల సహకారంతో జూబ్లీహిల్స్ ను అభివృద్ధి పరుస్తా.. నవీన్ యాదవ్



**హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 20 తెలుగు వెలుగు**

**ప్రభుత్వ సలహాదారు కేశవరావు ను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే..**
నవీన్ యాదవ్ గెలుపు భవిష్యత్తు యువ రాజకీయాలకు స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారులు



కే కేశవరావు మేయర్ గద్వాల విజయలక్ష్మిలు పేర్కొన్నారు. గురువారం హైదరాబాదులోని ప్రభుత్వ ముఖ్య సలహాదారు కే కేశవరావు గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ వారిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో పూల బొకేతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చేయాలని జూబ్లీహిల్స్ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు నవీన్ యాదవ్ లాంటి యువకులు రాజకీయాల్లో ఉంటే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేస్తారని నవీన్ యాదవ్ చేస్తున్న కృషిని వారు కొనియాడారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ గౌరవ పెద్దలు ప్రభుత్వ సలహాదారులు కేశవరావు గారి సలహా సూచనలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నవీన్ యాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞత తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక విజయరాజు

- దళిత జర్నలిస్టు ఫోరం
- ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక విజయరాజు నియామకం
- దళిత జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కమిటీలో స్థానం ఇవ్వాలని ఫోరం డిమాండ్

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 20**
దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తున్న దళిత జర్నలిస్టు ఫోరం (డీజేఎఫ్ ) కీలక నిర్ణయం తీసుకుంది. మెదక్ జిల్లా అధ్యక్షుడిగా రాపాక విజయరాజును నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఏ. డేవిడ్ అధికారిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు కాశ పోగు జాన్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షునిగా రాపాక విజయరాజుకు నియామక పత్రం అందజేయడం జరిగింది.జిల్లా స్థాయి కార్యకలాపాలను బలోపేతం చేయడానికి, జర్నలిస్టు సమస్యలను మరింత ప్రభావవంతంగా పరిష్కరించడానికి రాపాక విజయరాజు నియామకం



చేపట్టినట్లు ఫోరం తెలిపింది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్ ప్రభుత్వం దృష్టికి రెండు ముఖ్యమైన డిమాండ్లను తీసుకొచ్చారు:
దళిత జర్నలిస్టులకు రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీలో తక్షణమే ప్రతినిధిత్వం కల్పించాలని.
అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని దళిత జర్నలిస్టులకు మొదటి విడతలోనే మంజూరు చేయాలని జర్నలిస్టుల హక్కుల కోసం ఫోరం ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని, దళిత జర్నలిస్టుల పురోగతికి ఈ నిర్ణయాలు అత్యంత కీలకమని కాశపోగు జాన్ స్పష్టం చేశారు.



కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రాపాక విజయరాజు, మెదక్ జిల్లాలో దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తానని ఉమ్మడి జిల్లాలో ఉన్న దళిత జర్నలిస్టులందరినీ ఏకతాటిపై తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి ఎల్లేష్ జగత్ ప్రకాష్ పెద్దింటి స్వామి శ్రీకాంత్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జూబ్లీ.. ఎమ్మెల్యే నవీన్ యాదవ్..

**- ఆయన సూచనలు నాకు ఎంతో ప్రేరణ కలిగించాయి.. ఎమ్మెల్యే..**

**హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 20 తెలుగు వెలుగు**
తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా స్పీకర్ ను శాలువా పూల బొకేతో ఘనంగా సత్కరించి. కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా ఎన్నికైన వల్లాల నవీన్ యాదవ్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ స్పీకర్ గారి సూచనలు సలహాలు నాకు ఎంతో ప్రేరణ కలిగించాలని జూబ్లీహిల్స్ ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రాంత అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ 'పిస్తా హౌస్' యజమానింట్లో కోట్ల కొలదీ నగదు గుర్తింపు

**హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 20 తెలుగు వెలుగు**
హైదరాబాద్‌లోని ప్రముఖ బిర్యానీ హెూటళ్లపై ఐటీ దాడులు పన్నుల ఎగవేత ఆరోపణలతో ఏకకాలంలో సోదాలు పిస్తాహౌస్ యజమాని నివాసంలో రూ.5 కోట్ల నగదు గుర్తింపు కీలకమైన పత్రాలు, హార్డ్‌డిస్కులు స్వాధీనం చేసుకున్న అధికారులు హైదరాబాద్ నగరంలోని పలు ప్రముఖ బిర్యానీ హెూటళ్లపై ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు దాడులు నిర్వహించడంతో కలకలం రేగింది. పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నారన్న సమాచారంతో పిస్తాహౌస్, మెహ్‌ఫిల్, షాగౌస్ హెూటళ్ల




యజమానుల ఇళ్లు, కార్యాలయాలపై ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా పిస్తాహౌస్ యజమాని నివాసంలో రూ.5 కోట్ల నగదును అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిన్న ఉదయం నుంచి దాదాపు 35 బృందాలు నగరంలోని 30కి పైగా ప్రాంతాల్లో ఈ సోదాలు నిర్వహించాయి. హెూటళ్లలో జరిపిన తనిఖీల్లో వ్యాపార లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలతో పాటు, పెద్ద సంఖ్యలో హార్డ్‌డిస్క్‌లను అధికారులు సీజ్ చేశారు. ముఖ్యంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్‌ల ద్వారా వచ్చే ఆర్డర్లకు, సంస్థ చూపిస్తున్న లెక్కలకు మధ్య భారీ తేడాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మూడు హెూటళ్లలోనూ ఆన్‌లైన్ ఆర్డర్లకు సంబంధించిన సరైన వివరాలు లేకపోవడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న హార్డ్‌డిస్కులలోని సమాచారం ఈ కేసు దర్యాప్తులో కీలకం కానుందని, పూర్తి విశ్లేషణ తర్వాత పన్ను ఎగవేత ఏ స్థాయిలో జరిగిందనే దానిపై స్పష్టత వస్తుందని ఐటీ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆర్థిక సహాయం అందజేత

**గట్టుప్పల.నవంబర్20. తెలుగు వెలుగు**
గట్టుప్పల మండల కేంద్రం లో ఇటీవల పగిల్లా శంకరయ్య మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువారం మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్ 5000.బిఆర్ఎస్ గ్రామా శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య 5000 వేల రూపాయలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తీరందాసు ఆనంద్, చేరుపల్లి కృష్ణ, పగిల్లా శంకర్,కర్నాటి అబ్బయ్య,గజావెల్లి లక్ష్మయ్య,కర్నాటి వెంకటేశం,పున్న ఆనంద్, జెల్లా వెంకటేశం,పగిల్లా హనుమంతు,వెంకటేశం,పెదగాని మనోజ్, చిలువేరు అయోధ్య,తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలి

**- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి-**



**గజ్వేల్ నవంబర్ 20, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో హాస్పిటల్ ఎక్స్ రోడ్ నుండి పిడిచెడు రోడ్డు తదితర ప్రాంతాలలో వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు, ఫుట్ పాత్ ఆక్రమించి రోడ్డుపై సామాను పెట్టి వచ్చిపోయే వాహన దారులకు ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని అవగాహన కల్పించిన గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు ఫుట్ పాతులు ఆక్రమించి వ్యాపారాలు చేయవద్దని సూచించారు. వ్యాపారస్తులు ఫుట్పాతులపై రోడ్ పైకి వచ్చి సామాన్లు, అడ్వర్టైజ్మెంట్ బోర్డ్స్ పెట్టి,వాహనదారులకు నడుచుకుంటూ వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని గురువారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ చేయడం జరిగిందన్నారు. వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి, మున్సిపల్ నిబంధనలు, మార్కెట్ నిబంధనలు, పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించని వ్యాపారస్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్ ట్రాఫిక్ ఏఎస్ఐలు జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు




**-గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి-**

**గజ్వేల్ నవంబర్ 20, తెలుగు వెలుగు**
మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్షతోపాటు జరిమానాలు తప్పవని, వాహనాదారులు జాగ్రత్తగా ఉండాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళ అన్నా రు మద్యం సేవించి వాహనం నడిపిన వాహనదారులకు గురువారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కౌన్సిలింగ్ సెంటర్ లో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వద్దనే ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని మీరు మీ కుటుంబ సభ్యులను భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని సూచించారు ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డు పైకి వస్తుందని, యజమాని లేని కుటుంబం చిన్నాభిన్నం అయిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ తప్పక ధరించాలని, లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద, రాంగ్ రూట్లో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే ఆ వ్యక్తికి గాని వాహనానికి గాని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారికి కూడా ఇన్సూరెన్స్ వర్తించదని తెలిపినారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు అతి వేగంతో వాహనాలు నడిపి జరిగిన ప్రమాదాల గురించి పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, నడిపే వాహనానికి ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సైలెన్సర్ మార్ఫింగ్, ఎగుడు దిగుడు నెంబర్ ప్లేట్స్ ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధుల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్ ట్రాఫిక్ ఏఎస్ఐలు జగదీశ్వర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

# కార్తీకమాస చివరి రోజు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కార్తీక మాస చివరి గురువారం అమావాస్య సందర్భంగా సాయిబాబ విశేష భక్తుడు కౌశిక్ గురువారం కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ శిరిడీ సాయిబాబా మందిరంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కౌశిక్ ఆహ్వానం మేరకు ఆలయ చైర్మన్ వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి విచ్చేసి ప్రత్యేక పూజ, హారతి కార్యక్రమంలో పాల్గొని శ్రీ శిరిడీ సాయినాథుని దివ్యదర్శనం గావించారు.

# ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఖమ్మం...

### స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించిఎక్కిస్తేసహించేది లేదు




**తెలుగు వెలుగు ఖమ్మంజిల్లా ప్రతినిది నవంబర్21//:**
ట్రాఫిక్ఇన్స్పెక్టర్సత్యనారాయణ తెలిపారు. గురువారంపాఠశాలలవాహనాలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు, స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లతోకిక్కిరిసిపోయి ప్రయాణిస్తున్నారని గుర్తించి జరిమానా విధించారు. ఇలా ప్రయాణాలు చేయటం సరైంది కాదని.. చిన్న పొరపాటు జరిగినా ఘోరం తప్పదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం కూడ రోడ్డు భద్రతా నిబంధనలను స్పష్టంగాఉల్లంఘించటమే అని అన్నారు.
ఈ రకమైన నిర్లక్ష్యపు రవాణా పద్ధతుల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలనిసూచించారు.

## అన్నదాతకు మద్దతు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు

**తెలుగు వెలుగు**

**కడప జిల్లా ప్రతినిధి నవంబర్ 20//:**



అన్నదాత సుఖీభవ, ఎంపీ కిసాన్ యోజన పథకాలతో రైతన్నకు భరోసా,
అన్నం పెట్టే రైతన్నకు ఎంత చేసినా తక్కువే.
బొప్పాయితోపాటు అరటి కూడా మద్దతు ధర వచ్చేలా చర్యలు..
ప్రతి రైతన్నకు ఏడాదికి 20,000 ఆర్థిక సహాయం
రైతన్న సేవలో ప్రభుత్వాలు,,,
రైతే రాజు అనేది సవతి కాదు నిజం చేయాల్సిన బాధ్యత అందరికీ ఉంది,,
రైతు కష్టంలోనూ నష్టం లోను ప్రభుత్వం తోడు ఉంటుంది,,
రాజంపేటలో అరటి బొప్పాయి మద్దతు ధర కోసం ప్రత్యేక చర్యలు. రైతు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయి, గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. దేశం బాగుంటేనే ఆ దేశంలో ఉండే ప్రతి ఒక్క కుటుంబం బాగుంటుంది.
మరి దేశంలోని అన్ని కుటుంబాలు బాగుండాలి అంటే రైతులను సంతోషంగా ఉండాలి
రైతన్న సంతోషం కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి
రైతన్న సేవా కార్యక్రమంలో రాజంపేట టిడిపి ఇన్చార్జి చమవర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు

## కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ



**తెలుగు వెలుగు న్యూస్ కడప జిల్లా ప్రతినిధి నవంబర్ 20//:**
అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లటూరు గ్రామంలో హెలి ప్యాడ్ వద్ద టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు %ఽ% రెడ్డప్ప గారు శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ %ఽ% కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవరెడ్డి, కడప క్రికెట్ స్టేడియం చైర్మన్ రెడ్డప్ప గారు శ్రావణ్ రాజిరెడ్డి సాదరంగా కలిసి స్వాగతం పలికారు

# సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా

సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేపట్టారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరై మాట్లాడుతూ... తల్లిప్రేమ, మాతృభూమి ప్రేమ ఉంటే.. ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ కొనియాడారు. ట్రస్టు సభ్యులు చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలను ఆయన అభినందించారు.
పారిశుధ్య కార్మికుల సేవలను ట్రస్టు సభ్యులు క్షుణ్ణంగా వివరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యులు కమిషనర్ మహమ్మద్ అయాజ్ మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ట్రస్టు సభ్యులు చంద విశ్వనాథం, డాక్టర్ సత్యం, సావిత్రి, గన్ను ఉపేందర్, గన్ను సతీష్, చంద శివ కుమార్ లతో పాటు మున్సిపల్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ఇంటర్నేషనల్,డిస్ట్రిక్ట్.వి106ఏ2026 సంవత్సర గవర్నర్ గా చారుగుళ్ల



**తెలుగు వెలుగు భద్రాచలం ప్రతినిది నవంబర్21//:**
ఖమ్మం పట్టణం వాసవి గార్డెన్స్ లో జరిగిన నూతన సంవత్సరం2026కాలానికిఉమ్మడిఖమ్మంజిల్లా గవర్నర్ నియామక ప్రక్రియలో భాగంగా భద్రాచలంవాస్తవ్యులు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఆర్యవైశ్యమహాసభతాజామాజీఅధ్యక్షులు మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అయిన చారుగుళ్ళ శ్రీనివాస్ఏకగ్రీవంగాఎన్నికైనారు. ఈసందర్భంగా ఇటు భద్రాచల పట్టణంమరియుజిల్లావ్యాప్తంగా ప్రముఖులు హర్షంవ్యక్తంచేశారుఈసందర్భంగా చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ వి 106 ఏ ను సేవా కార్యక్రమాల్లో వాసవిక్లబ్ఇంటర్నేషనల్,లోప్రథమస్థానంలోఉంచడానికిశాయశక్తులప్రయత్నిస్తానని తెలియజేశారుఈకార్యక్రమంలో భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోకల నాగేశ్వరరావు, అద్దంకి శ్రీనివాసమూర్తి, రీజియన్ చైర్మన్ సీమకుర్తిరాజమనోహర్ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రేపాక ధనుంజయ రాజ మనోహర్, సముద్రాల అనిల్ కుమార్ పెనుగొండ సంతోష్ ధూప కుంట్ల అనిల్ మరియు ఇతర వాసవి క్లబ్ నాయకులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వహకులుగా గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఎలక్షన్ ఆఫీసర్ గా కడవెండి శ్రీనివాస్
రేగురిహనుమంతరావు ,దోసపాటివెంకటేశ్వరరావు పోలిశెట్టి శ్రీ శివ కుమార్,కొత్తవెంకటేశ్వరరావు(మాజీఆఫీసు)సభ్యులుగావ్యవహరించడం జరిగినది...

## భద్రాచలంలో అంబేద్కర్ సెంటర్ నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు భద్రాచలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో




**తెలుగు వెలుగు న్యూస్ భద్రాచలం నవంబర్ 20**
మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా భద్రాచలం పట్నంలో ఇసుక ర్యాంపు లేక భవన నిర్మాణ కార్మికులు పనులు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇసుక ర్యాంపును ప్రభుత్వం ఇల్లు కట్టుకునే వారికి ఇసుక మంజూరు చేయాలని ప్రతిరోజు రాత్రిపూట కొల్లి గూడెం నుంచి రోజుకి 20 ట్రాక్టర్లు దొంగ ఇసుకను తోలుతున్నారని ఏ అధికారి కన్నెత్తు కూడా చోటా లేదని రోజుకి రెండు కోట్లు ప్రభుత్వానికి ఆదాయం గండి కొడుతున్నారని దాసరి శేఖర్ అన్నారు కందుల పాపయ్య రమేష్ శీను కుమార్ రామకృష్ణ రవి కుమారి తదితరులు పాల్గొన్నారు

## మైదుకూరు పట్టణంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..



**తెలుగు వెలుగు కడప జిల్లా ప్రతినిధి 20//:**
మైదుకూరు పట్టణంలో ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభం..
అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 77CC కెమెరాల పట్టణంలో పట్టణంలో ఏర్పాటు..
మైదుకూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్ ప్రారంభించి ప్రత్యేక పూజలు పాల్గొన్న మైదుకూరు ఎం ఎల్ ఏ సుధాకర్ యాదవ్, కర్నూల్ రేంజ్ డిఐజి డా. కోయ ప్రవీణ్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ నచికేతన్ విశ్వనాథ్ ఐపీఎస్. పట్టణంలో నిరంతరం నిఘా ఉంచేందుకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, దొంగతనాలు, తదితర నేరాల కస్టడీలు కీలకపాత్ర పోస్తున్న పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స్ సెంటర్.. పటంలో ఏర్పాటు చేసిన 77 సిసి కెమెరా ఇంటర్ కు అనుసంధానం. ఈ సందర్భంగా కర్నూల్ రేంజ్ డిఐజి డా. కోయ ప్రవీణ్ ఐపీఎస్ మాట్లాడుతూ టెక్నాలజీ వలన పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో మైదుకూరు సబ్ డివిజన్ లోని సిఐలు, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## జగదాంబసెంటర్,నుండి ప్రభుత్వ పాఠశాల నడుమ పురపాలక సంఘం అధ్వర్యంలో నిర్మించిన షాపులను ఎమ్మెల్యే కనకయ్య పరిశీలన...

**స్థానిక వ్యాపారులతో ఎమ్మెల్యే మాట మంతి....**
**రోడ్డుపైవ్యాపారంకొనసాగిస్తున్నవ్యాపారులతోపురపాలకషాపులలో వ్యాపారంకొనసాగించాలనిఎమ్మెల్యేసూచన...**
**లైవ్ లో వ్యాపారం చేస్తున్న వారికే షాపులు కెటాయించాలనిపురపాలకఅధికారులకుఎమ్మెల్యే ఆదేశం...**





**తెలుగు వెలుగు ఇల్లందుమున్సిపాలిటిప్రతినిదినవంబర్21//:**
ఇల్లందుమున్సిపాలిటిపరిధిలోగలజగదాంబసెంటర్ నుండిప్రభుత్వపాఠశాలనడుమపురపాలకసంఘంఅధ్వర్యంలోనిర్మించినషాపులనుక లియతిరిగిస్థానికంగారోడ్డుపైవ్యాపారంకొనసాగిస్తున్నవ్యాపారులకుపురపాలకషాపుల లో వ్యాపారంకొనసాగించాలని సూచన చేసి,లైవ్ లోవ్యాపారంకొనసాగిస్తున్న వారికే షాపులు కెటాయించాల్సిందిగా పురపాలకఅధికారులకు అదేశాలుజారిచేసిన ఇల్లందు నియోజకవర్గం గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య ...
వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్,రాంబాబు ...ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్,పురపాలక కమిషనర్,శ్రీకాంత్,నాయకులుమడుగుసాంబ మూర్తి,బోళ్ళసూర్యం,చిల్లాశ్రీనివాస్,హరిహరక్షేత్రంచైర్మెన్,గందెసదానందం,పురపాల కఅధికారులుతదితరులుఉన్నారు...

# రాజమౌళికి బిగ్ షాక్

**హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 20 తెలుగు వెలుగు**
హనుమంతుడిపై దర్శకుడు రాజమౌళి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పకపోతే ఆయన సినిమాలు ఆపేస్తామని విశ్వహిందూ పరిషత్ వార్నింగ్ ఇచ్చింది. రాముడు, హనుమంతుడు దేవుళ్లుగా కనిపించలేదా అని VHP నేత తనికెళ్ల సత్యకుమార్ ప్రశ్నించారు. రాజమౌళి వ్యాఖ్యలను ధర్మ ద్రోహంగా భావిస్తామని, డబ్బు గర్వంతో మాట్లాడితే VHP క్షమించదని హెచ్చరించారు. కాగా, రాజమౌళి కామెంట్స్ను ఇప్పటికే పలువురు బీజేపీ నేతలు సైతం తీవ్రంగా ఖండించారు.

## ఆర్టీసీ డ్రైవర్ పైదాడి.. హైదరాబాద్ సీపీ స్ట్రాంగ్ వార్నింగ్..

**హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 20 తెలుగు వెలుగు**
పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ సిబ్బంది సహా ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, దాడులు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే 221, 132, 121(1) సెక్షన్స్ ప్రకారం క్రిమినల్ కేసులను నమోదు చేస్తాం ఒక్కసారి కేసు నమోదైతే భవిష్యత్ అంధకారమయ్యే ప్రమాదం ఉంటుంది పాస్ పోర్టు జారీకి, ప్రభుత్వ ఉద్యోగానికి ఇబ్బందులు వస్తాయి - వీసీ సజ్జనార్ హెచ్చరించారు

# ఖమ్మం నరగంలో దారుణ హత్య..

### - భార్య ను గొంతు కోసి హత్య చేసిన భర్త,

**ఖమ్మం జిల్లాప్రతినిధినవంబర్20 తెలుగు వెలుగు**
ఖమ్మం నరగంలో దారుణ హత్య భార్య ను గొంతు కోసి హత్య చేసిన భర్త, కొత్త మున్సిపాలిటీ దగ్గర ,లయన్స్ క్లబ్ పక్క సందులో కత్తితో గొంతు కోసి అతి కిరాతకంగా హత్య చేసిన భర్త మొదట కన్న కూతురుని చంపేందుకు కత్తి దూసిన తండ్రి, చాకచక్యంగా తప్పించుకున్న చిన్నారి, కత్తితో దాడి ఘటన తో తెగి పోయిన మూడు చేతి వేళ్ళు అనంతరం భార్య హత్య పోలీసులు అదుపు హంతకుడు... భాస్కర్ గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న కలహాలు... మృతురాలు సాయి వాణి (31)చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన వారు కావడంతో,సమాచారం ఇచ్చిన పోలీసులు

## ఫోటోగ్రఫీ & వీడియోగ్రఫీ యూనియన్ నూతన కార్యవర్గం

**జగదేవపూర్ నవంబర్ 20, తెలుగు వెలుగు**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడిగా బీమరి గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జగదేవపూర్ మండలంలో లింగారెడ్డిపల్లి గ్రామంలో యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మునీర్, అధ్యక్షుడిగా బీమారి గణేష్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి కృష్ణ, నర్ర ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా జంగని బాలకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కోరమైన యాదగిరి, కోశాధికారిగా చింతకింద రమేష్, కార్యవర్గ సభ్యులుగా రాజు, శ్రీకాంత్, ఉదయ్ కిరణ్, కనకయ్య, గణేష్, రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ పోటో, వీడియో గ్రాఫర్స్ ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. మండల కమిటీ నియమ నిబంధనలు పోటో, వీడియో గ్రాఫర్స్ లు పాటించాలని కోరారు

# బిజెపి ప్రభుత్వం చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలి

**- తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్**



**తెలుగు వెలుగు ఖమ్మం జిల్లా ప్రతినిది నవంబర్ 20/** దేశంలో మావోయిస్టుల మీద ఎన్కౌంటర్ల పేరుతో జరుగుతున్న మారణకాండని ఆపాలని, తెలంగాణ ఉద్యమకారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కగారు పేరుతో బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజల పక్షాన పోరాడే ఉద్యమకారులపైన, నిర్బంధాన్ని తీవ్రతరం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీలు అణగారిన ప్రజల సమస్యల మీద పోరాడుతున్న మావోయిస్టులను మిలటరీ బలంతో అన్యాయంగా చంపేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమకారులను మట్టు పెట్టడం అనేది, రాజ్యాంగ వ్యతిరేకంఅని జగదీష్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. మోడీ ప్రభుత్వం అమీషా నాయకత్వంలో ప్రశ్నించే గొంతుకులను నుసిమేస్తుందని ఆయన విమర్శించారు. కార్పొరేట్ శక్తుల దోపిడి ఉన్నంతవరకు తిరుగుబాటు ఉంటదని ఆయన తెలిపారు. మావోయిస్టు నేత హిఢమని ఎన్కౌంటర్ పేరుతో హత్య చేయటం దుర్మార్గమన్నారు. నిరాయుదుడిగా పట్టుబడ్డ ఆదివాసి బిడ్డని చిత్రహింసలు పెట్టి చంపటాన్ని ఖండించారు. బ్రిటిష్ వాడు అల్లూరి సీతారామరాజుని నిరాదీయున్ని చేసి రూథర్ఫర్డ్ కాల్చి చంపినట్టుగా, నేటి పాలకులు ఆదివాసి హక్కులనేతను అన్యాయంగా హత్య చేశారని అన్నారు. రాజ్య హింసని మీడియా నిష్పక్షపాతంగా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రజలను బానిసలను చేయడానికి బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన తెలిపారు. భారతదేశ సంపదని పెట్టుబడిదారుల సంస్థలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం తహతహలాడుతుందని తెలిపారు. హిడ్మ ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టుల సమస్య శాంతిభద్రతల సమస్య కాదని, సామాజిక సమస్యని ఆయన తెలిపారు. ఆదివాసీల హక్కులు కాపాడి, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపితే మావోయిస్టుల తిరుగుబాటు ఉండదన్నారు. కేంద్ర హెూం మంత్రి అమీషా మావోయిస్టులను అంతం చేయడానికి మార్చి 31/26 డెడ్లైన్ పెట్టారు. ప్రభుత్వం పేదరికం లేని భారతదేశ నిర్మించడానికి డెడ్లైన్ ఎందుకు పెట్టడం లేదు. అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడానికి ఎందుకు డెడ్లైన్ పెట్టడం లేదు. కుల నిర్మూలనకు ఎందుకు డెడ్లైన్ పెట్టడం లేదు. దేశ సంపదని ప్రజలందరికీ పంచడానికి ఎందుకు డెడ్లైన్ పెట్టడం లేదని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. సమస్యలను పరిష్కరించకుండా ఉద్యమిచ్చే నాయకులను మట్టు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన నిలదీశారు. దేశంలో రోజురోజుకీ జనాభాతో పాటు పేదరికం నిరుద్యోగం, ఆకలిచావులు పెరిగిపోతుందన్నారు. అంబానీ, ఆదాని ఆస్తులు చూపించి అభివృద్ధి చెందిన దేశంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి చూపించడం వాస్తవ స్థితిగతులను మరుగునపరచడమేనని అన్నారు. మావోయిస్టులు జనజీవనంలో మిలీతమై ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సూచించారు. మావోయిస్టుల మీద జరుగుతున్నటువంటి మారణకాండను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పేర్కొన్నారు.

# “శ్రీ చైతన్య ఆర్ జె సి బ్రాంచ్ నందు నాసా కిట్ల పంపిణీ”

**తెలుగు వెలుగు న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిది నవంబర్21//:**




ఖమ్మం నగరంలోస్థానిక ట్రంకు రోడ్డు నందు గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు విద్యార్థులను సైన్స్ పట్ల అవగాహన కలిగించేనాసాకార్యక్రమంఘనంగానిర్వహించారు.

ఈకార్యక్రమంలో పిల్లలంతాఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మునుగోటి రవి మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలు నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో నాసా కార్యక్రమం ఒకటని ఇది పిల్లలను సైన్స్ పట్ల అవగాహన కలిగించి ఉత్తమ పౌరులుగాతీర్చిదిద్దేందుకుభావిభారతసైంటిస్టులుగా నిలిపేందుకు సహాయపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ హర్షరాజుమాట్లాడుతూ ఈ చరాచర సృష్టిలో ప్రతి ఒక్కటి సైన్స్ మీదనే ఆధారపడి ఉందనిసైన్స్.తెలుసుకోవడం అంటే జీవితాన్ని తెలుసుకోవడమని విద్యార్థులకుసూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగావిచ్చేసిన గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలోపనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు రామేశ్వరరావుమాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విచక్షణా జ్ఞానంతో ఉండాలని ఆనాడు ఐజాక్ న్యూటన్ యాపిల్ చెట్టు కింద కూర్చొని యాపిల్ పండు క్రింద పడటకుకారణమేమిటని అన్వేషించాడని అలాగే ప్రతి విద్యార్థి సైంటిఫిక్ దృక్పథంతో ప్రతివిషయాన్నిఆలోచించాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా మరో ముఖ్య అతిథి సైన్సు ఉపాధ్యాయులు సత్యనారాయణమాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు సైన్స్ అనేది మానవుల యొక్క మనుగడను సులభతరంచేయడానికి అనేక అన్వేషణలు చేసిందనిఈఅన్వేషణలకుభారతీయశాస్త్రవేత్తలమేథోసం పత్తిఎంతగానో ఉపయోగపడిందని తెలియజేశారు. ఈ సందర్భంగా నాసా విద్యార్థుల కు సైన్స్ పరికరాలనుబహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ శ్రీవిద్య మేడం ఏజీఎంచేతన్,మాధూర్ కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రైమరీ ఇన్చార్జ్ మనీ మేడం ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ స్వాతి మేడం పాల్గొనిపిల్లలందరినీఅభినందించారు.

# ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతనకమిటీకిశుభాకాంక్షలు..

**దేవకి వాసుదేవ రావు**

**తెలుగు వెలుగు న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిది నవంబర్21//:**



ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో దిగుమతి శాఖ ఈసీ మెంబర్గా ఎన్నికైన జంగిలి రమణ బిజెపి రాష్ట్రకోశాధికారి దేవకివాసుదేవరావునివాసానికివెళ్లివారినిఆత్మీయంగాకలిశారు. ఈసందర్భంలో దేవకి వాసుదేవరావురమణనిశాలువాతోసత్కరించి,ఎన్నికల్లోవిజయంసాధించినందుకుహృదయపూర్వకశుభాకాంక్షలుతెలిపారుఈసందర్భంగావాసుదేవరావుమాట్లాడుతూ..కొత్తగాఎన్నికైనఅధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిమరియుఇతరసభ్యులకుహృదయపూర్వకశుభాకాంక్షలుతెలిపారు..ఖమ్మంవ్యాపార వర్గం కోసం ఎన్నికైన నూతనకార్యవర్గందృఢసంకల్పంతో చాంబర్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి.ఐక్యతే బలమే%–%అభివృద్ధికి మంత్రం అన్నట్లుగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా, వాణిజ్య వర్గంసమిష్టిఅభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్త కమిటీ సభ్యులు ఆధునికసాంకేతికతను వినియోగించి, %మీవీజు% ఎం స్ ఎంఇలుమరియు వ్యాపారులకుఅవసరమైనమార్గదర్శకత్వం, వర్క్షాప్లు,సలహాసేవలనుఅందించడం ద్వారా వ్యాపారవర్గాన్ని బలపరచాలిఅనిసూచించారు.చాంబర్ %–% వ్యాపార వర్గానికి వేదికవాణిజ్యసమస్యలు,అభివృద్ధిప్రణాళికలు,పెట్టుబడులఅవకాశాలనుసమన్వయపరిచే వేదికగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎప్పుడూ కీలకపాత్రపోషించిందనికొత్తకమిటీఈబాధ్యతనుమరింతసమర్థవంతంగానిర్వర్తించాలిఅనిఆయనఅభిప్రాయపడ్డారు. వాణిజ్యవర్గఐక్యత, నిబద్ధత మరియు సామర్థ్యం మాత్రమే అభివృద్ధికి దారి చూపుతాయని ఆయన తెలిపారు.నూతన కమిటీకివారుచేసినసూచనలుఛాంబర్,భవనాన్నిఆధునికీకరించి,సభ్యులకుసౌకర్యవంతంగాతీర్చిదిద్దాలి.పరిశోధనవిభాగాన్నిఏర్పాటుచేసి,వ్యాపారఅవగాహన,మార్కెట్,విశ్లేషణలనుఅందించాలి.యువవ్యాపారులకుమార్గదర్శనం, ఎం.స్.ఎం.ఇలకుసంబంధించిన ప్రభుత్వ పథకాల సదుపాయం వంటికార్యక్రమాలనుకొనసాగించడంఅత్యంతముఖ్యం వారుఅభిప్రాయపడ్డారుకొత్త కమిటీ శాంతి,ఐక్యత,వినియోగదారులసేవమరియువ్యాపారఅవకాశాలనుపెంపొందిస్తూ, ఖమ్మం వ్యాపారవర్గానికిశక్తివంతమైనముంజదడుగువేస్తుందని విశ్వసిస్తున్నాం అని వారు అన్నారు.

# దేవరకొండ కొండ భీమనపల్లిలో ఇందిరమ్మఇంటి గృహప్రవేశకార్యక్రమంలో పాల్గొన్నఎమ్మెల్యేనేనావత్, బాలునాయక్

**తెలుగు వెలుగు న్యూస్ దేవరకొండనియోజకవర్గంనవంబర్21//:**





ఇందిరమ్మఇండ్లద్వారాఇండ్లులేనినిరుపేదలకుకలలుసాకారం–ఎమ్మెల్యేశ్రీ.నేనావత్బాలునాయక్ దేవరకొండ మండలం కొండభీమనపల్లిగ్రామంలోఇందిరమ్మ ఇండ్లనిర్మాణకార్యక్రమంలోభాగంగామండాలలక్ష్మణ్,రాధికదంపతులు నిర్మించిన కొత్తఇంటిగృహప్రవేశకార్యక్రమానికిదేవరకొండశాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారుముందుగా గృహపూజకార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరంఇంటినిపరిశీలించిలబ్ధిదారులకుశుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రజాప్రభుత్వంరాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని కుటుంబాలకుసురక్షితమైన, గౌరవప్రదమైన ఇందిరమ్మ ఇండ్లను అందించడం పట్ల కట్టుబడి ఉందని. కొండ భీమనపల్లిలో కూడా పలువురు లబ్ధిదారులు ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలుజరుపుకుంటుండటం చాలా సంతోషకరమని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

లబ్ధిదారులు ప్రభుత్వం అందించినసౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో ఇల్లునిర్మించిగృహప్రవేశం చేయాలని ఆయన కోరారు.

మండలంలోజరుగుతున్న ఇతర ఇందిరమ్మ ఇండ్ల పనులు కూడా వేగవంతంచేసిత్వరలోనే పూర్తి చేసేలాచర్యలు తీసుకోవాలనిఈసందర్భంగాఅధికారులను ఆదేశించారు.

ఇండ్లు లేనినిరుపేదలకు ఇండ్లు నిర్మించడం ప్రజా ప్రభుత్వప్రధానకర్తవ్యమనిమరోసారిఆయనపునరుద్ఘాటించారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఆర్డీవో రమణా రెడ్డి, ఎంపీడీవో డానియల్, ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, మత్స్యశాఖఅధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ,మండలపార్టీఅధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మారెడ్డి తో పాటు నాయకులు,కార్యకర్తలుగ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్లు ఆపాలి

**- తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్**

**తెలుగు వెలుగు ఖమ్మం జిల్లా ప్రతినిది నవంబర్ 21/**
దేశంలో మావోయిస్టుల మీద ఎన్కౌంటర్ల పేరుతో జరుగుతున్న మారణకాండని ఆపాలని, తెలంగాణ ఉద్యమకారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
కగారు పేరుతో బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజల పక్షాన పోరాడే ఉద్యమకారులపైన, నిర్బంధాన్ని తీవ్రతరం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఆదివాసీలు అణగారిన ప్రజల సమస్యల మీద పోరాడుతున్న మావోయిస్టులను మిలటరీ బలంతో అన్యాయంగా చంపేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా ఉద్యమకారులను మట్టు పెట్టడం అనేది, రాజ్యాంగ వ్యతిరేకంఅని జగదీష్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. మోడీ ప్రభుత్వం అమీషా నాయకత్వంలో ప్రశ్నించే గొంతుకులను నుసిమేస్తుందని ఆయన విమర్శించారు. కార్పొరేట్ శక్తుల దోపిడి ఉన్నంతవరకు తిరుగుబాటు ఉంటదని ఆయన తెలిపారు. మావోయిస్టు నేత
హిఢమని ఎన్కౌంటర్ పేరుతో హత్య చేయటం దుర్మార్గమన్నారు. నిరాయుదుడిగా పట్టుబడ్డ ఆదివాసి బిడ్డని చిత్రహింసలు పెట్టి చంపటాన్ని ఖండించారు. బ్రిటిష్ వాడు అల్లూరి సీతారామరాజుని నిరాదీయున్ని చేసి రూథర్ఫర్డ్ కాల్చి చంపినట్టుగా, నేటి పాలకులు ఆదివాసి హక్కులనేతను అన్యాయంగా హత్య చేశారని అన్నారు. రాజ్య హింసని మీడియా నిష్పక్షపాతంగా ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రజలను బానిసలను చేయడానికి బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఆయన తెలిపారు. భారతదేశ సంపదని పెట్టుబడిదారుల సంస్థలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం తహతహలాడుతుందని తెలిపారు. హిడ్మ ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మావోయిస్టుల సమస్య శాంతిభద్రతల సమస్య కాదని, సామాజిక సమస్యని ఆయన తెలిపారు. ఆదివాసీల హక్కులు కాపాడి, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపితే మావోయిస్టుల తిరుగుబాటు ఉండదన్నారు. కేంద్ర హెూం మంత్రి అమీషా మావోయిస్టులను అంతం చేయడానికి మార్చి 31/26 డెడ్లైన్ పెట్టారు. ప్రభుత్వం పేదరికం లేని భారతదేశ నిర్మించడానికి డెడ్లైన్ ఎందుకు పెట్టడం లేదు. అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడానికి ఎందుకు డెడ్లైన్ పెట్టడం లేదు. కుల నిర్మూలనకు ఎందుకు డెడ్లైన్ పెట్టడం లేదు. దేశ సంపదని ప్రజలందరికీ పంచడానికి ఎందుకు డెడ్లైన్ పెట్టడం లేదని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. సమస్యలను పరిష్కరించకుండా ఉద్యమిచ్చే నాయకులను మట్టు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన నిలదీశారు. దేశంలో రోజురోజుకీ జనాభాతో పాటు పేదరికం నిరుద్యోగం, ఆకలిచావులు పెరిగిపోతుందన్నారు. అంబానీ, ఆదాని ఆస్తులు చూపించి అభివృద్ధి చెందిన దేశంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి చూపించడం వాస్తవ స్థితిగతులను మరుగునపరచడమేనని అన్నారు. మావోయిస్టులు జనజీవనంలో మిలీతమై ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సూచించారు. మావోయిస్టుల మీద జరుగుతున్నటువంటి మారణకాండను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పేర్కొన్నారు.

# వి ఆర్ ఏ లతో రాత్రిపూట డ్యూటీ చేయడం అన్యాయం.

**తెలుగు వెలుగు న్యూస్ కడప జిల్లా ప్రతినిధి నవంబర్ 20//:**
వీఆర్ఏ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మనోహర్ మాట్లాడుతూ వ్యాప్తంగా గ్రామాలలో వి ఆర్ ఏ లు పనిచేస్తున్నారని, వారిని రాత్రిపూట కొన్ని ఎమ్మార్వో ఆఫీసులను అనాధరైజేషన్ గా
వాచ్మెన్ గా నిధులు నిర్వహించామని ఆదేశాలు జారీ చేయడం సరిదిద్దు కాదని విఆర్ఏ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మనోహర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటపతి, నాగేంద్ర, కోశాధికారి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.
జిల్లాలో 36 మండలాలు ఉన్నాయని గ్రామాల్లో, మండలాలలో, పట్టణాల్లో, గ్రామ సేవకులు పని చేస్తున్నారని తెలిపారు. పనిచేస్తున్న వీరికి తక్కువ వేతనాలు, ఎక్కువ సేవ రూపంలో ఉందని ఆరోపించారు. అర్హులైన వారందరికీ వాచ్మెన్, అటెండర్, డ్రైవర్, వీఆర్వో, తదితర ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. కనుక వీటిపై జిల్లా అధికారులు విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు

# విద్యావేత్త చుక్కా రామయ్య వందవ ఏట అడుగు పెట్టారు..

**తెలుగు వెలుగు న్యూస్ ఖమ్మంజిల్లా ప్రతినిది నవంబర్21//:**



1925 నవంబర్ 20న ఆయన జన్మించారు..ఈమధ్య కాలంలోప్రముఖులుగాగుర్తించబడిన వాళ్లలో వందేళ్లుపూర్తిచేసుకున్నవాళ్లు ఎవరు లేరనే చెప్పాలి.. పలుమార్లు అనారోగ్యానికి గురైనప్పటికీఆరోగ్యంవిషయంలో ఎంతోక్రమశిక్షణగావ్యవహరించేరామయ్యనేడు శతకంలోకిఅడుగుపెట్టారు..రామయ్య కి పుట్టినరోజుశుభాకాంక్షలు...

# హెూంగార్డ్ ఉద్యోగుల ఆరోగ్య భీమాపథకంపై అవగాహన సదస్సు




**తెలుగు వెలుగు న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిది నవంబర్21//:**



హెూంగార్డుఉద్యోగుల ఆరోగ్యప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొనిపోలీసఉన్నతాధికారులు బృహత్తరకార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.యాక్సిస్ బ్యాంక్,బజాజ్అలియాంజ్ సాధారణ భీమా భాగస్వామ్యంలో తక్కువ ధరలో 33 లక్షల ఆరోగ్య బీమా పథకం ద్వారా హెూంగార్డ్ ఉద్యోగులు పొందే ప్రయోజనాల పైసంబంధిత అధికారులతో అవగాహనసదస్సుకార్యక్రమాన్నిపోలీస్,హెడ్,క్వాటర్స్.లోనికళ్యాణమండపంలోపోలీస్,కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏఆర్అడిషనల్ డీసీపీ కుమారస్వామి నిర్వహించారు.కార్యక్రమంలో ఏఆర్ ఎసిపి సుశీల్ సింగ్, నరసయ్య ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.

## సుందిళ్లలో ఘనంగా గోదావరి మహా హారతి




యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

సుందిళ్ల గోదావరి నది తీరాన గురువారం రాత్రి నదిమాతల్లికి గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నదీ జలాల పూజనీయ పద్ధతి ఋగ్వేదం కాలంలో ఉండేదని ఆ పద్ధతిని ఆ పరంపరను తెలంగాణలో 2012 నుండి గోదావరి హారతి ఉత్సవ సమితి పునర్ ఇట్టి పరంపరను సకల జీవరాశికి జలమే ఆధారమన్నారు. ఇట్టి పరంపరను భావితరాలకు అందించాలని ఉద్దేశంతో లోకసమస్తాం సుఖినోభవంతు హిందూ ధర్మ వాచస్సును పాటిస్తూ లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. సుందిళ్ల దేవాలయ ప్రధాన అర్చకులు జయంతి శర్మ గోదావరి మాతకు పూలు, పండ్లు, చీరె, సారె, పసుపు కుంకుమలతో నది పూజా కార్యక్రమాలు ముగించిన అనంతరం వేద మంత్రోచ్ఛరణలు పటిస్తుండగా నదిమ తల్లికి నక్షత్ర హారతి,పంచ హారతి కర్పూర హారతి ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కొర కొప్పుల సత్యనారాయణ సత్యవతి గౌడ్, గుండ రమేష్, కౌశికశర్మ, శ్యామల రవి, నందం భాగ్య, రాజేష్ మణిత, మోహన్, పుష్పలత, శ్రీనివాస్ సిబ్బంది మోహన్, లక్ష్మి, బాపు, నాగరాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న ప్రైవేట్ డ్రైవర్ కుటుంబానికి ఉద్యోగుల చేయూత



యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

గత నెలలో ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్లో కాలు విరిగి గాయపడి కరీంనగర్లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ పొందుతూ, కిడ్నీవ్యాధితో డయాలసిస్ పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితితో బాధపడుతున్న ఓసిపి-1 ప్రైవేట్ డ్రైవర్ వేగోళపు శ్రీనివాస్ కుటుంబానికి ఓసిపి-1 సీ-రిలే ఉద్యోగులు రూ.34,700, సర్వే డిపార్ట్మెంట్ ఉద్యోగులు రూ. 10,700 జమచేసి మొత్తం రూ. 45,400 లను వారి సతీమని లావణ్యకు గని మేనేజర్ రావుల పాపయ్య, సీ-రిలే షిఫ్ట్ ఇంచార్జ్ వినాయక్, సర్వే అధికారి ఫణింద్ర, సంక్షేమ అధికారి కోక సాయి స్వరూప్, కార్మిక యూనియన్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, దుగ్యాల తిరుపతిరావు, ఉద్యోగుల సమక్షంలో ఓసీ1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్ నందు అందజేసి మానవత్వం చాటారు. గనిలో పనిచేస్తున్న డ్రైవర్ వేగోలపు శ్రీనివాస్ విషయం తెలుసుకున్న ఓసీ1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్ సూచనతో ప్రాజెక్టు ఉద్యోగులు వెంటనే స్పందించి తలా కొంచెం మొత్తం వసూలు చేసి కుటుంబానికి ఆసరాగా నిలిచిన ఉద్యోగులకు ఈ సందర్భంగా మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు. మిగతా ఉద్యోగులు కూడా స్పందించి కుటుంబానికి చేయూతనివ్వాలని కోరారు.

## వాకర్స్ అండ్ యోగా అధ్యక్షుడిగా కేశవులు

యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

8వ కాలని వాకర్స్ అండ్ యోగ అసోసియేషన్ సొసైటీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గురువారం అబ్దుల్ కలాం స్టేడియంలో వాకర్స్ అండ్ యోగ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా రేషవేణి కేశవులు, ఉపాధ్యక్షులుగా పున్నం సంపత్, జనరల్ సెక్రెటరీగా గంధం సాంబశివరావు, జాయింట్ సెక్రెటరీగా రాపాల సారయ్య, కోశాధికారిగా బాధే శంకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తాళ్ళపెల్లి నారాయణ, కర్రె తిరుపతి, బీ. రాజానంద చారి ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కొంకట రాజయ్య, ముస్కె శ్రీనివాస్, యాదగిరి. తోపాటు సభ్యులని ఎన్నుకున్నారు

## సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా



### - పరిశుధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ..

(తెలుగు వెలుగు ప్రతినిధి

జమ్మికుంట )సత్య సాయి బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పరిశుద్ధ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేపట్టారు. ఈ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ హాజరై మాట్లాడుతూ... తల్లిప్రేమ, మాతృభూమి ప్రేమ ఉంటే.. ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను కమిషనర్ మహమ్మద్ అయాజ్ కొనియాడారు. ట్రస్టు సభ్యులు చేస్తున్న ఎన్నో సేవ కార్యక్రమాలను ఆయన అభినందించారు. పారిశుధ్య కార్మికుల సేవలను ట్రస్టు సభ్యులు క్షుణ్ణంగా వివరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యులు కమిషనర్ మహమ్మద్ అయాజ్ మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ట్రస్టు సభ్యులు చంద విశ్వనాథం, డాక్టర్ సత్యం, సావిత్రి, గన్ను ఉపేందర్, గన్ను సతీష్, చంద శివ కుమార్ లతో పాటు మున్సిపల్ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు మావే

### - రైతు గోస పట్టించుకోని ప్రభుత్వ -ఎంపీ ఈటల రాజేందర్



**(తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు మావేనని, రాష్ట్ర ప్రభుత్వం రైతు గోస పట్టించుకోవడంలేదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

రైతు గోసను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు-. పంటలు చేతికి వచ్చాయి కానీ కాంటాలు లేవని, మిల్లుల్లో రోజుల తరబడి ధాన్యం దింపుకోకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారు అన్నారు., క్వింటాల్ కి 8 కేజీల తరుగు తీస్తూ, ఆరుగాలం కష్టపడితే ఈ దోపిడీ ఎందీ అని రైతులు అడుగుతున్నారు. మీరు సన్న వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తా అన్నారు.. ఇంకా అందరికీ అందలేదని, ఈసారి అయినా ప్రతి రైతుకు అందించాలని కోరారు.

రెండు లక్షల రుణమాఫీ కూడా ఇంకా పెండింగ్ లో ఉందన్నారు.వర్షాలు పడి వరి మునిగింది, తుఫాను మట్టి పాలు చేసిందని, నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలానీ డిమాండ్ చేశారు. పత్తి విషయంలో కూడా నాన్చకుండా కొనుగోళ్లు చేసి, 7 క్వింటాల్ నిబంధన లేకుండా కొనుగోలు చేయాలన్నారు కొను.

సీసీఐ కూడా వర్షం వల్ల నష్టపోయి ఉందని, కాబట్టి నిబంధనలను సడలించాలన్నారు.ఫసల్ భీమా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే రైతులకు ఇబ్బంది ఉండేది కాదని చెప్పారు.

మెజారిటీ సీట్లు మావేనని,

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక వార్డు మెంబర్స్, సర్పంచులను, ఎంపీటీసీ,ఎంపీపీ, జీపీటీసీలను గెలుచుకోవడం ఖాయమన్నారు.వీరంతా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగ వారికి ఉన్నంత అవగాహన మాకు కూడా ఉండదని, ఎమ్మెల్యేగా గెలవాలి అంటే వీరి పాత్ర కీలకమని చెప్పారు.

ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని,

రెండు మున్సిపాలిటీలలో కూడా బూత్ పటిష్టం చేసుకొని గెలుచుకుంటామన్నారు.

107 గ్రామ పంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో ఇప్పుడు కూడా అంతే కష్టపడి గెలిపించుకుంటామని తెలిపారు.

త్వరలోనే నాయకులు కార్యకర్తలందరితో స్ట్రాటజీ మీటింగ్ వెటర్నట్లు వివరించారు.

**- సర్పంచ్ లను గెలిపించుకొనే భాద్యత నాది.**

నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పీటీసీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ ఓడిపోయింది లేదని,80 శాతం సర్పచులు మావే అన్నారు. ప్రతి ఎన్నికలో భారీ మెజారిటీతో అభ్యర్థులను గెలిపించుకుంటామని

చెప్పారు.హుజూరాబాద్ ప్రజలకు నా విజ్ఞప్తి మా వాళ్ళని గెలిపించి ఇవ్వండి.

పనులు చేయించే జిమ్మేదార్ నాదని హామీ ఇచ్చారు .

నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సవత్సరం తరువాత ఏడాదిగా ఏం చేశారు అని ధర్నా చేశారు..

మరి ఇప్పుడు గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేశారని ప్రశ్నించారు.మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారు అని అడుగుతున్నామన్నారు.

ప్రజలు చీకట్లో ఉండి పోయినం బిడ్డ అని ఏడుస్తున్నారని, అయిపోయింది అప్పుడప్పుడు రా బిడ్డ అని అడుగుతున్నారన్నారు.

నువ్వు రాకపోతే వెలుగు లేదని ప్రజలు అంటున్నాడని చెప్పారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభా, బిజెపి కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బీజేపీ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, మాజీ సర్పంచ్ సురేందర్ రాజు, మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్, మహిళా మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రమ రెడ్డి, నాయకులు సమ్మయ్య, దేవిక, చొప్పరి వేణు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
1

# ఘనంగా ముగిసిన కార్తీక మాసం

### - శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర ఆలయంలో చక్రిభజన




మంథని, తెలుగు వెలుగు

కార్తీక మాసం ఎంతో విశిష్టత కలిగిన పౌర్ణమితి బుధవారం ప్రారంభమై ఈనెల 19 గురువారంతో ఘనంగా ముగిసింది. కార్తీక మాసం చివరి రోజు కావడంతో మంథని పట్టణంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంత్రపురిగా ప్రసిద్ధిగాంచిన మంథనిలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ భిక్షేశ్వర స్వామి, శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి, గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వర స్వామి ఆలయాల్లో విశేష సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కార్తీక మాసంలో నెల రోజులపాటు శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి ఆలయంలో నెలరోజుల పాటు భజన కార్యక్రమము నిర్వహించారు. చివరి రోజు అయిన గురువారం శ్రీ శీలేశ్వర, సిద్దేశ్వర స్వామి దేవాలయంలో రాత్రి 7.30 నుండి 10 గంటల వరకు చక్రిభజన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అన్నదానం కార్యక్రమాన్ని నిర్వాహకులు లోకే మనోహర్, లోకే శరత్ లు ఏర్పాటు చేశారు. అన్ని వాడలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి గాంచిన మంథనిలోని శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ లక్ష్మినారాయణ స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ గణపతి, శ్రీ లలితాంభిక దేవి, శ్రీ షిరిడీ సాయిబాబా, శ్రీ సత్య సాయిబాబా, శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ అయ్యప్ప, శ్రీ రామాలయం, శ్రీ బాల సరస్వతి దేవి ఆలయాలలో భక్తులు దర్శించుకున్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని





కరీంనగర్ తెలుగు వెలుగు నవంబర్ 20

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు.

కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్వో వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, సమగ్రత, అప్రమత్తతతో సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

### - ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్




యైటింక్లయిన్ కాలనీ తెలుగు వెలుగు

సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 లో పనిచేస్తున్న '5' గురు ఫిమేల్ బదిలీ వర్కర్ లకు ఓసిపీ-3 గని మేనేజర్ కార్యాలయం నందు మేనేజర్ భరత్ కుమార్ జనరల్ ఆసిస్టంట్ గా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం వారికి ఆఫీసు ఆర్డర్ లు అందించి అభినందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ%ౌ%సంస్థ సిఅండ్ఎండి ఎన్. బలరాం ఆదేశాల మేరకు సంస్థ విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం గత సంవత్సరం అండర్గ్రౌండ్ లో 190, సర్ఫేస్ లో 240 పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లకు జనరల్ ఆసిస్టంట్ గా పదోన్నతి కల్పించి ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టమని, గతంలో జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందడానికి దాదాపు 8సంవత్సరాలు వేచి చూసేవారని, ఇప్పుడు ఒక సంవత్సరంలోనే జనరల్ అసిస్టెంట్ గా సంస్థ పదోన్నతి కల్పిస్తుందన్నారు. క్రమశిక్షణతో, నిబద్ధత, సమగ్రత, అప్రమత్తతతో, ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ పురోగతికి పాటుపడాలని సూచించారు. అంతర్గతంగా వచ్చే అవకాశాలను సద్వినియోగ పరుచుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, తద్వారా కుటుంబంలో కూడా ఆర్థికంగా సామాజికంగా స్థిరత్వం పొందాలని హితవు పలికారు. పదోన్నతి నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగులు మాట్లాడుతూ కారుణ్య నియామకాల్లో భాగంగా సంస్థలో ఉద్యోగంలో చేరి, ఒక సంవత్సరంలోనే జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందినందుకు చాలా సంతోషంగా ఉందని, సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ మహేందర్, సంక్షేమ అధికారులు పి. సాయికృష్ణ, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**– జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల, తెలుగు వెలుగు**

రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పట్టణంలోని సినారె కళాభవన్లో గురువారం అందజేశారు. ఈ సందర్బంగా అయన మట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని కోరుట్ల పట్టణానికి 500ఇండ్లు, కోరుట్ల మండలానికి



502ఇండ్లు మంజూరీ చేశారన్నారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల ను తమ బీఆర్ఎస్ పార్టీ నాయకులకే మంజూరీ చేశారని, కోరుట్ల నియోజకవర్గానికి కేవల 600ఇళ్లను మాత్రమే మంజూరీ చేశారన్నారు. కాగా కోరుట్ల నియోజకవర్గానికి 3500ల ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ పత్రాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అందజేసిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం, 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, నాయకులు వాసిద్, లింబాద్రి, శంకర్ గౌడ్, నర్సయ్య, నవీన్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో చదువుతో పాటు జీవనశైలి, భాషా నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలి

**– కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**తెలుగు వెలుగు ఉమ్మడి వరంగల్ :**

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో, గ్రంథాలయ మెంబర్ ఇన్చార్జ్ డాక్టర్ బి. రాధిక రాణి అధ్యక్షతన నిర్వహించిన 'నేషనల్ లైబ్రరీ వీక్ ముగింపు కార్యక్రమం' లో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ– ఆంగ్లభాషపై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని, పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే ఉన్న జ్ఞానాన్ని సారవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. "సమయం లో




ఎన్ని పుస్తకాలు చదివామన్నది ముఖ్యం కాదుబీ వాటి ద్వారా ఎంత విజ్ఞానం సంపాదించామన్నదే ముఖ్యమైనది" అని చెప్పారు. పరిమిత వనరులతోనూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని, ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాల్లో మోడల్గా నిలవాలని ఆయన కోరారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు అత్యంత భవిష్యత్తు ఉందని, సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యసాధనకు కృషిచేయాలని, తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఎదగాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, రంగోలి, కృత్రిమ మేధా అవగాహన కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యుడు ఆచార్య రామేశ్వరం, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ ఆర్. మేఘనా రావు, డాక్టర్ ఇజాక్ ప్రభాకర్, టి. జావేర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నోవేషన్ లో జోగాపూర్ విద్యార్థికి ప్రథమ స్థానం







**చందుర్తి, తెలుగు వెలుగు**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో గురువారం జరిగిన జిల్లా స్థాయి ఇన్నోవేషన్ మేళా లో చందుర్తి మండలం జోగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బొల్లం శ్రీవిన్ ప్రథమ బహుమతి సాధించాడు.రూ 3000 రూపాయల నగదుతో పాటు జ్ఞాపిక, ప్రశంస పత్రం అందుకున్నాడు

. గైడ్ టీచర్ మేడికాల అంజయ్య నేతృత్వంలో శ్రీ విన్ sustainable grain separation device for small farmers in rural areas అనే యంత్రాన్ని తయారుచేసి ప్రదర్శించినందుకుగాను ఉన్నత పాఠశాలల విభాగంలో Sustainable Agriculture (సుస్థిర వ్యవసాయం) అనే ఉప అంశంలో ఈ బహుమతి లభించింది. గైడ్ టీచర్ అంజయ్య మాట్లాడుతూ "ఈ యంత్రం ద్వారా వరి లేదా గోధుమ పంట నుండి వడ్లు, గోదుమలు సులువుగా వేరు చేయవచ్చు. హార్వెస్టర్ ఖర్చులు ఎక్కువగా ఉన్న ఈ రోజుల్లో ఈ యంత్రం ద్వారా తేలికగా మరియు చాలా తక్కువ ఖర్చుతో పంటలను కుప్ప నూర్చవచ్చు" అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, పాఠశాల కమిటీ



చైర్ పర్సన్ లావణ్య, ఉపాధ్యాయులు మహేష్, జావిద్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నరసయ్య విద్యార్థిని ,గైడ్ టీచర్ ను అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక బాలికల మరుగుదొడ్ల నిర్మాణానికి 5 లక్షలు

**– ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈవో మల్కా యశస్వి**

**పెద్దపల్లి, తెలుగు వెలుగు :**

పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలికల కోసం అత్యాధునిక సౌకర్యాలతో కూడిన టాయిలెట్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సీఈవో మల్కా యశస్వి ఆధ్వర్యంలో ఉన్న దాస్ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ సొంత నిధులతో దాదాపు ?5 లక్షల వ్యయంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టింది.ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల



అభివృద్ధి పట్ల సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, అదే దిశగా తురకల మద్దికుంట పాఠశాలలో గురువారం రోజున నిర్మాణ పనులు ప్రారంభించామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రత దృష్ట్యా ఈ టాయిలెట్లు ఎంతో



ఉపయోగకరంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, దాస్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 77వ ఎన్ సి సి 'డే'

**తెలుగు వెలుగు ఉమ్మడి వరంగల్ బ్యూరో :**

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వై. యశస్విని ఎన్సిసి కేర్ టేకర్ ఆధ్వర్యంలో 77వ ఎన్. సి.సి. డే ఉత్సవాలను ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి 8(%)%గర్ల్స్ బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ రవీంద్ర కుమార్ రవి గారు పాల్గొని,మాట్లాడుతూ ఎన్సిసి డే ని ప్రతి సంవత్సరం నవంబర్ 23న జరుపుకుంటామని

చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్సిసి లో చేరిన విద్యార్థినులు ఎంతో క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతారని, ఈ ఎన్సిసి లో చేరి సర్టిఫికెట్స్ పొందడం ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో మంచి ఉద్యోగ



అవకాశాలు అవకాశాలు ఉంటాయని, దీని ద్వారా ఆర్మీలో చేరి దేశ భద్రతలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. బిక్షాలు గారు పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్సిసి యూనిట్ను మన కళాశాలలో పునఃప్రారంభించడం సంతోషంగా ఉందని, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చి 2/3 విద్యార్థులు, ఆత్మరక్షణ, దేశభక్తి, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం తదితర అంశాలు ఈ ఎన్సిసి ద్వారా విద్యార్థినులకు అలవరచు తాయని సంబరాలు. ఈరోజు కాకతీయ యూనివర్సిటీ మహిళా అన్నారు. మరియు ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తూర్పాటి వెంకటేష్ మరియు

కళాశాల సూపరిండెంట్ వీరు నాయక్ గారు మరియు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది

మరియు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం ఎన్సిసి క్యాడేట్స్ చేసినటువంటి విన్యాసాలు చాలా ఆకట్టుకున్నాయి మరియు ఎన్సిసి గీతాన్ని ఆలపించారు.

# బిజెపి కార్యకర్తలకు దిశా నిర్దేశం



**శంకరపట్నం తెలుగు వెలుగు**

శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాల బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు హుజురాబాద్ లోని మధువన్ గార్డెన్లో సర్పంచి ఎన్నికల సందర్భంగా బీజేపీ కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి మరియు రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్ జి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ జరుగా బోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్య కర్తలకు దిశా నిర్దేశం చేశారు

## సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహారించాలి

**– నిర్లక్ష్యంగా వాడితే చర్యలు తప్పవు**
**– మంథని ఎస్ఐ రమేష్**




**మంథని, తెలుగు వెలుగు**

మంథని పోలీస్ స్టేషన్ పరిధి మంథని పట్టణ ప్రజలు యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహిత ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఎస్ ఐ రమేష్ తెలిపారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసులు దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి చర్యల వల్ల ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే సమాచారం నిజమా కాదా అని ధృవీకరించకుండా పంచుకోవడం ఘర్షణలకు దారితిస్తుండన్నారు. ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, ఏవైనా ప్రేరేపించే పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవ విస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అయన స్పష్టం చేశారు.

## శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు

**– మంథని సత్యసాయి ఆలయంలో ఘనంగా ఉత్సవాలు**

**మంథని, తెలుగు వెలుగు**



మంథని పట్టణంలోని శ్రీ సత్య సాయి బాబా దేవాలయంలో శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను శ్రీ సత్య సాయి బాబా గంగా మహాదేవ్ ధార్మిక సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించినట్లు ధార్మిక సేవా సంస్థ అధ్యక్షులు గంగా శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి మందులు అందజేశారు. ఆలయంలో మూడు రోజులపాటు భజన కార్యక్రమము నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**– ఖమ్మంపల్లిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పై కేసు నమోదు**
**– ముత్తారం ఎస్ఐ రవికుమార్ హెచ్చరిక**

**మంథని, తెలుగు వెలుగు**






ముత్తారం మండలంలోని మానేరు నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రవికుమార్ హెచ్చరించారు. గురువారం ఉదయం పోలీసులు ఖమ్మంపల్లి గ్రామ పరిసరాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా గ్రామానికి చెందిన పన్నాల సురేష్ యాదవ్ అనే వ్యక్తి అక్రమంగా తన ట్రాక్టర్ లో ఇసుక రవాణా చేస్తూ పట్టుబడ్డాడని, అతని వద్ద ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయని అడుగగా లేవని తెలపడంతో వెంటనే ట్రాక్టర్ ను, అతన్ని పోలీసు స్టేషన్ కి తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా మండలంలో ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ.

**కరీంనగర్ తెలుగు వెలుగు నవంబర్ 20**

హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసే ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్, ఇదే పాఠశాలలో ఫిజికల్ సైన్స్ బోధించే సమ్మయ్యతో పాటు, హుజురాబాద్ మండలం చెల్పూర్ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ టీచర్ గా పనిచేసే ఐలయ్యలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు.

వీరిలో ప్రవీణ్ కుమార్, సమ్మయ్య మద్యం సేవించి పాఠశాలకు హాజరైనట్లు ఆరోపణలు ఐలయ్య అనే టీచర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం, పాఠశాల కార్యక్రమాలలో సహకరించకపోవడం, విద్యార్థులను డిస్కరేజ్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్న డీఈవో.ఈ ముగ్గురు ఉపాధ్యాయులు తమ ప్రవర్తన మార్చుకోకుండా పదే పదే ఇవే చర్యలకు పాల్పడటంతో కలెక్టర్ ఆదేశాలతో సస్పెండ్ చేసినట్లు వెల్లడించిన డీఈవో

# జన సేవా దల్.(రెడ్ షర్ట్ వాలంటరీ ) శిక్షణ శిబిరాన్ని.200.మంది.తో తిప్పాపురం.లో.ప్రారంభించిన.

**తెలుగు వెలుగు న్యూస్ భద్రాచలం ప్రతినిధి నవంబర్21//:** సి పి ఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు కల్లూరివెంకటేశ్వరరావుచర్ల. భారతకమ్యూనిస్టు పార్టీ సి పి ఐ.కి. భారత గడ్డపైనవందేళ్లుఅయిన సందర్భంగా..డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే శతవసంతాలఉత్సవాలు ముగింపు బహిరంగ సభ. ఐదులక్షలమందితో45దేశాలప్రతినిధులు. పాల్గొంటున్నసందర్భంగా. శత వసంతాల వేడుకలతోలిసిపిఐకు పూర్వవైభవంవస్తుందనిచేతవసంతాలముగింపువేడుకలకువేలాదిమంది జన సేవాదళ్ కార్యకర్తలను సిద్ధం చేస్తున్నామన్నారు

విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకే ఈ ,జన సేవాదళ్. అని సంక్షోభ సమయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు యువతకు ఈ శిక్షణ అవసరమని సామాజిక సేవా కార్యక్రమాల్లో



జనసేన భాగస్వామ్యం కావాలని అందుకే భద్రాద్రి జిల్లా నుంచి 3000మందిఎర్రసైనికులనుసిద్ధంచేస్తున్నామన్నారుజిల్లావ్యాప్తంగా10కేంద్రాలలో జన సేవాదళ్శిక్షణశిబిరాలునిర్వహిస్తున్నామన్నారు.. నైపుణ్యంతో కూడిన జన సేవాదళ్ రెడ్ షర్ట్ వాలంటరీ. శిక్షణను. ఇవ్వటానికి సి పి ఐ. రాష్ట్ర సమితిసభ్యులు. సిద్ధినేని కర్ణ కుమార్. పాల్గొని ఇన్స్ట్రక్టర్ గా. శిక్షణఇవ్వడంజరిగింది. శిక్షణ కొనసాగుతా ఉన్నది. 200. శిక్షణ పొందుతున్నయువతతోపాటు. ఈకార్యక్రమంలో. సిపిఐజిల్లాకార్యవర్గ సభ్యులు. అడ్డగర్ల తాతాజీ. సిపిఐమండల కార్యదర్శి. నుపపోతయ్య. మండల సహాయ కార్యదర్శిలు. కోటి ముత్యాలరావు. చల్లా లక్ష్మీనారాయణ. మండల కార్యవర్గ సభ్యులు. నుప. తిరుపతిరావు. పాలంచ రామారావు. కోడి రెక్కల రాజారావు. కట్ట నాగేశ్వరరావు. మండలా ఆర్గనైజర్ ఎస్.కే.జాకీర్,హుస్సేన్ .నూప మోతీరు. కల్లూరి సీతారాములు. పాలెం సత్యనారాయణ. మడకం చుక్కయ్య. మడకం వెంకట్. దబ్బా శంకర్. నూప రాము. విజయ్. సుబ్బారావు సున్న వెంకటరావు. కొమర వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు

# సజావుగాపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి....

**రాష్ట్ర ఎన్నికల సంఘంకమీషనర్రాణికుముదిని3విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకుప్రణాళికలు సిద్ధం గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**




**తెలుగు వెలుగు న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిది, నవంబర్21//:** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగానిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్జాబితాతయారీపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్,జిల్లాకలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హైదరాబాద్ నుండిజిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొనగా, కలెక్టరేట్ నుంచిపోలీస్,కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసిపాల్గొన్నారు. ఈ సందర్భంగా లిరాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్,రాణికుముదిని మాట్లాడుతూగ్రామ పంచాయతీ ఎన్నికలు త్వరలో నిర్వహణకు ప్రభుత్వంనిర్ణయించిందని, సజావుగా ఎన్నికలు జరిగేలాజిల్లాయంత్రాంగంచర్యలుతీసుకోవాల్సిఉంటుందనిఅన్నారు. 3వవిడతల్లోపంచాయతీఎన్నికలునిర్వహించాలను కుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాలు ఎన్నికలు జరగాలో జిల్లావారీగాప్రణాళికలు అందించాలనిఅన్నారు. పంచాయతీ తుదిఓటర్ జాబితాకుసంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించి, ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణకు చర్యలు తీసుకోవాలనిఅన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగాపాటించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘనపై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగంసిద్ధంచేసుకోవాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులతోమాట్లాడుతూ గ్రామ పంచాయతీ, వార్డులకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ ఖరారు. చెక్,చేసుకోవాలిప్రతివర్గంలోమహిళలకు రిజర్వేషన్ 50శాతం అమలుకావాల్సిఉంటుందని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతి అధికారి ఆశాలత,జెడ్పిడిప్యూటీ సిఇఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయితీ అధికారులు విజయలక్ష్మి, రాంబాబు,ఎన్నికల విభాగంసంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకే ధాన్యం కేటాయింపు....అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ధాన్యం కొనుగోలుపై రైస్,మిల్లర్లతోసమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**





**తెలుగు వెలుగు న్యూస్ ఖమ్మంజిల్లా ప్రతినిది నవంబర్20//:** నిబంధనలు పాటించే రైస్ మిల్లర్లకేధాన్యంకేటాయించడంజరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతోగురువారంసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూలిఖరీఫ్ మార్కెటింగ్ సీజన్,ధాన్యంకొనుగోలు ప్రక్రియ ఆశించిన స్థాయిలో సజావుగా జరగడంలేదనితెలిపారు. జిల్లాలో ఉన్న 71 రైస్ మిల్లుల్లో ఇప్పటి వరకు 63 రైస్ మిల్లర్లు మాత్రమేబ్యాంకుగ్యారంటీ లు సమర్పించారని, మిగిలిన 8 మిల్లులకు ఎట్టి పరిస్థితులలో ధాన్యం కేటాయింపులు జరగవని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. 8 మిల్లులు గతంలో పెండింగ్ ఉన్న రైస్ డెలివరీ పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు సమర్పిస్తే ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు పై నిర్ణయంతీసుకుంటామని అన్నారు. 10 శాతం బ్యాంకు గ్యారంటీ, పెండింగ్ యాసంగి రైస్ డెలివరీ పూర్తి చేయని పక్షంలో రైస్ మిల్లులకు గోడౌన్ ట్యాగ్ చేయడం జరగదని అన్నారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్,ధాన్యంతీసుకున్న ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా యాసంగి కేటాయింపుతీసుకోవాల్సిఉంటుందనిఅదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సీజన్ లో 2 నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్,మిల్లర్లకుకేటాయించాల్సి ఉంటుందని, దీనికి అనుగుణంగా మిల్లర్లు కొల్లేటరల్ బ్యాంకు గ్యారంటీ సిద్ధం చేసుకోవాలనిఅన్నారు. రైస్డెలివరీకిసంబంధించి గోదాముల సమస్య పరిష్కారంకోసంనూతన గోదాముల నిర్మాణం చేపట్టామని అన్నారు. రైస్ మిల్లులకు ఉన్న వివిధ సమస్యల సంబంధించిదరఖాస్తులుఅందిస్తేప్రభుత్వానికి నివేదించడంజరుగుతుందని అన్నారు.

సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి సీజన్ 1,70,000 మెట్రిక్ టన్నులకు పైగా బియ్యం సరఫరా చేయాల్సి ఉంటుందని, ఇక్కడ గోదాముల ప్లేస్ సరిపోయేంత లేదని అన్నారు. గోడౌన్ సమస్య వల్ల దూర ప్రాంతాలకు బియ్యం డెలీవరి సమయంలో రవాణా ఖర్చులు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాలసంస్థమేనేజర్ శ్రీలత,సంబంధితఅధికారులు, మిల్లర్ లు, తదితరులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణనువ్యతిరేకిస్తూన్నా వైస్సార్సీపీ నాయకుడు దున్న అశోక్.

**తెలుగు వెలుగు న్యూస్ నందిగామ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 21//**

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణతో నాణ్యమైన ఉచిత వైద్యం అందక పేద సామాన్య మధ్యతరగతి ప్రజలు అవస్థలు పడతారని మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన రావు పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి చందర్లపాడు మండలం కొనయ్యపాలెం గ్రామంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు.

ముందుగా గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.





ఈ సందర్భంగా జగన్ మోహన రావు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తూ రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి 17 వైద్య కళాశాలలను తీసుకువచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని దురుద్దేశంతోనే వైద్య కళాశాలలను చంద్రబాబు ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రైవేటీకరణతో వైద్య విద్య చదువుకోవాలని నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ పై పునరాలోచన చేసి ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలోగ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బుగ్గినేని సురేష్ బాబు, మార్గపుడి మోహన్ రావు దున్న అశోక్, మార్కాపూడి రవి మార్కపూడి బాబు అనంతం బిక్షం మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

# పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలి డిపిఆర్ఓ గౌస్

**గ్రంథాలయవారోత్సవాలముగింపుకార్యక్రమంలో పాల్గొన్నడిపిఆర్ఓ**






**తెలుగు వెలుగున్యూస్ ఖమ్మంజిల్లా ప్రతినిది, నవంబర్21//:** పిల్లల్లో పుస్తక పఠనం ఆసక్తి నెలకొల్పాలనిడిపిఆర్ఓ ఎం.ఏ.గౌస్అన్నారు. డిపిఆర్ఓ జిల్లా కేంద్ర గ్రంథాలయంలోగురువారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈసందర్భంగాడి పిఆర్ఓ,ఎం.ఏ.గౌస్,మాట్లాడుతూపుస్తకాలు చదవడం వల్ల మన వ్యక్తిత్వంపెరుగుతుందని అన్నారు. చిన్నతనం నుంచే పిల్లల్లో పుస్తక పఠనంఅలవాటుపెంచాలనిఅన్నారు. పుస్తకాలుజ్ఞానధనాగారాలని, పుస్తకాలులభించేగ్రంథాలయాలనుసద్వినియోగంచేసుకోవాలనిఅన్నారు. గ్రంథాలయంలోఉద్యోగార్దులకుఅవసరమైనఅన్నిపుస్తకాలుఏర్పాటుచేశామని,అందుబాటులోఉన్నసమయాన్ని సద్వినియోగంచేసుకుంటూ, లక్ష్యసాధనదిశగా కృషిచేయాలనివిద్యార్థులకుసూచించారు. పుస్తకాలుమనసుకుదివిటీలని, భవిష్యత్ తరాలు జ్ఞానంవైపునడవాలంటే ప్రతిగ్రామంలో,ప్రతిపట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలని డిపిఆర్వో తెలిపారు. గ్రంథాలయవారోత్సవాలసందర్భంగానిర్వహించిన వివిధ పోటీలలోగెలుపొందినవిద్యార్థినీ,విద్యార్థులకు ఈసందర్భంగాబహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు కటుకోజ్వల రమేష్ రచించిన మరో గ్రంథాలయ ఉద్యమం కవితను డిపిఆర్వో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుకెవిఎస్ఎల్ఎన్. రాజు, కార్యదర్శి ఎం.డి.ఇమామ్,ఉద్యోగులు జె. భాస్కర్, సిహెచ్. శ్రీనివాస్, వి. అఖిల్, ఎం. రోహిత్, ఎస్. లలిత కుమారి, కె. విజయకుమారి, బి. నాగలక్ష్మి,ఎం.సుమలత,కె.రవిబాబు, బి.బాబు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ర్.ఫ్.పెండింగ్,చెక్కులవివరాలుసేకరిస్తున్న ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు న్యూస్అశ్వారావుపేటనియోజకవర్గంప్రతినిది,నవంబర్21//:**

అశ్వారావుపేటనియోజకవర్గానికిచెందినముఖ్యమంత్రిసహాయ నిధి (సిఎంర్ ఫ్) ద్వారా ఇవ్వాల్సిన పెండింగ్లో ఉన్నచెక్కుల,వివరాలను హైదరాబాద్ సెక్రెటరీలోఎమ్మెల్యే. జారె,ఆదినారాయణపరిశీలించారుఎవరెవరిచెక్కులుపెండింగ్లోఉన్నాయి

ఏ దశలోఫైళ్లుఉన్నాయి

వెంటనేవిడుదలఅవ్వడానికి ఎలాంటిచర్యలు తీసుకోవాలోవివరంగాపరిశీలించారుఈసందర్భంగాఅశ్వారావుపేటనియోజకవర్గంలోముఖ్యమంత్రిసహాయనిధి కోసం అర్హులు చేసిన అన్నిఅప్లికేషన్లుత్వరగా మంజూరు అయ్యేలా స్వయంగా ఫాలోఅప్ చేస్తున్నట్టు తెలిపారు పెండింగ్ చెక్కులు త్వరలోనే ప్రజలకు చేరేలాచర్యలుతీసుకుంటున్నామన్నారుఅర్హులైనప్రతిఒక్కరికీసహాయంఅందించేందుకుప్రభుత్వంకట్టుబడిఉందన్నారు

# బాలలు భయాన్ని వీడి ప్రశ్నించడం నేర్చుకోవాలి

▪ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
బాలలు భయాన్ని వీడి ప్రశ్నించడం నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ యూనిట్, డాన్బాస్కో ఎన్.జీ.ఓ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాకథాన్ ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కాశీబుగ్గ నుండి ఓ సిటీ గ్రౌండ్స్ వరకు జరిగిన ఈ ర్యాలీలో పాఠశాలలు, బాలల సంరక్షణ సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఓ సిటీ గ్రౌండ్స్ లో జరిగిన జిల్లా, కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో పిల్లలు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని, వాటి నుండి బయట పడాలంటే వారి భయాన్ని వదిలి గొంతెత్తి ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అంతేకాక ప్రతీ పిల్లవాడు ఆరోగ్య కరమైన, ఆహ్లాద కరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. బాలలు వారి హక్కుల పట్ల



అవగాహన కలిగి ఉంటూనే బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. పాఠశాలల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు అందుబాటులో ఉన్న పిర్యాదుల పెట్టెలను ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మాట్లాడుతూ.. బాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా బాలల సంరక్షణ యూనిట్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు పనిచేస్తున్నాయని, అత్యవసర సహాయం కోసం 1098 కు ఫోన్ చేసి సంప్రదించి వారి సమస్యలకు పరిష్కారాన్ని పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ



ప్రతిభ కరబర్చిన వారికి కలెక్టర్, ఆదనవు కలెక్టర్ లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి సాంబశివరావు, జిల్లా యువజన, క్రీడాల అధికారి అనిల్, జిల్లా బాలల సంక్షేమ అధికారి ఉమా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వసుధ, సభ్యులు మధు, షాహెదా, సుజాత, మండల విద్యా అధికారి వెంకటేశ్వర రావు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ కల్పన,డాన్బాస్కో ఎన్. జీ. ఓ కోఆర్డినేటర్ సంతోష్, షేర్ ఎన్. జీ. ఓ కోఆర్డినేటర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
హసన్ పర్తి మండలం మడిపల్లిలో, భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి గురువారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంతమంది రైతుల నుండి దాన్యం కొనుగోలు చేశారనే వివరాలను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం బస్తాల తూకాలను పరిశీలించారు. మడిపల్లిలోని జడ్పి ఉన్నత పాఠశాల, గట్ల నర్సింగాపూర్ లోని ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా వండిన భోజన పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు పార్టీ పరంగా కాదు.. చట్టపరంగా రిజర్వేషన్లు కల్పించాలి

» జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా కాదు, చట్టపరంగానే న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పలు బీసీ సంఘాల నాయకులతో గురువారం కాచిగూడలో ఆయన సమన్వయ చర్చలు నిర్వహించారు. అనంతరం దుంద్ర కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్టీ నిర్ణయాల మేరకు అమలు చేస్తామన్న ప్రభుత్వ వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని అన్నారు. మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలను పార్టీపరంగా రిజర్వేషన్లను ఇచ్చి ముందుకు తీసుకెళ్లాలనే సంకేతాలు



రావడం బీసీ సమాజంలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేస్తూ మోసం చేస్తూనే ఉందని, కేంద్రాన్ని నమ్మే పరిస్తితి లేక బీసీలు కాంగ్రెస్ను నమ్ముకొన్నారని ఆయన గుర్తు చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో విద్య, ఉద్యోగాలు, స్తానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్లేషన్లు కల్పిస్తామన్న హామీల వల్లే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల ద్రోహిగా ముద్రపడినా, కాంగ్రెస్పై మాత్రం బీసీలకు ఇప్పటికీ నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని ప్రభుత్వం వమ్ము చేయకుండా రిజర్వేషన్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. లేని పోంలో బీసీల మద్దతు కాంగ్రెస్కు దక్కదని ఆయన స్పష్టం చేశారు. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్తో తో పాటు ఇతర బీసీ మంత్రులు కూడా సీఎంకు తగిన సూచనలు చేసి రిజర్వేషన్లపై పునర్ఆచన చేయించే బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ నేతలు పల్లపోతు భవవాన్ దాస్, రమణ, రాజారావు, బీసీ మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల 'తెలంగాణ జాగ్రఫీ బుక్' ఆవిష్కరణ..



» బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
విద్యానగర్ లోని జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంబందించిన పోటీ పరీక్షల 'తెలంగాణ జాగ్రఫీ బుక్' ను గురువారం జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆవిష్కరించారు. యు.ఎల్ రాజు గౌడ్, పిఆర్ఓ రాజ్ కుమార్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సతీష్ కుమార్, జేఏసీ విద్యార్థి సంఘం, బిసి యూవజన సంఘం నాయకులు బి అరవింద్ స్వామి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు రాజు గౌడ్, నవీన్, రాజశేఖర్, ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి రాక

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ అయోధ్య రెడ్డి శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే సమావేశానికి హాజరవుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు హనుమకొండ కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం అమలుపై అధికారులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం జిల్లాకు చెందిన రెవెన్యూ, మునిసిపల్ మొదలైన విభాగాల ఆర్టిఐ చట్టం కింద దాఖలు చేయబడిన అప్పీళ్లు / ఫిర్యాదులపై విచారణలు నిర్వహిస్తారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

» రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ.. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల



నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్ధవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా



ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రజలకు అండగా ఉంటా

▪ స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ
▪ రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి

**తెలుగు వెలుగు కుప్పం,నవంబర్ 20**
కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. అందుకోసం బుధవారం ఆమె కుప్పం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పం మండలాల్లో నారా భువనేశ్వరి పర్యటించనున్నారు.

# పేదల ప్రజల పాలిట సంజీవిని లాంటిది సీఎం సహాయ నిధి

» బాధిత కుటుంబానికి రూ. 2,00,000 ఎల్ఓసి కాపీనీ వారి కుటుంబసభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
పేద ప్రజల పాలిట సీఎం సహాయ నిధి సంజీవిని లాంటిదని, ప్రజలు సద్వినియోగం చేసుకొని కొత్త జీవితాన్ని పొందాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన మామిండ్ల కొమురయ్య అనారోగ్య సమస్య తో బాధపడుతున్న క్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి నుంచి రూ.2,00,000 (2లక్షల



రూపాయలు) ఎల్ఓసి కాపీనీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి లో చికిత్స కోసం మామిండ్ల కొమురయ్య కుటుంబ సభ్యులకు ఎల్ఓసి కాపీనీ అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసనసభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. నా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికి విజ్ఞప్తి లక్షల రూపాయలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆసుపత్రిల దోపిడికి గురై అప్పుల పాలు కావద్దని విజ్ఞప్తి చేస్తూ.. ప్రభుత్వ నిమ్స్ హాస్పిటల్ వెళ్లి నేను ఇచ్చే ఎల్వోసీ ద్వారా ఉచిత చికిత్స పొందాలనీ ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మామిండ్ల కొమురయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

▪ ఇది ఇకముందూ కొనసాగుతుంది
▪ రంపచోడవరంలో ఎన్కౌంటర్ ప్రాంతంలో పర్యటన
▪ స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి

**తెలుగు వెలుగు రంపచోడవరం,నవంబర్ 20**
ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైపిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు.

# డిసెంబర్ 19 నుంచి సికె నాయుడు క్రికెట్ టోర్నమెంట్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**
ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పద్మభూషణ్ కల్నల్ సికె నాయుడు పేరుతో క్రికెట్ టోర్నమెంట్ 2025 ను డిసెంబర్ 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు సికె నాయుడు స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కాకుల శ్రీనివాస్ రావు, తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ తెలిపారు. గురువారం కాచిగూడలో ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్.వి.మహేందర్ కుమార్, తోట శ్రవణ్, ఆకుల బాలక్రిష్ణలతో కలిసి వారు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోని కాపు, మున్నూరుకాపులకు చెందిన యువతలో ఉన్న క్రీడా ప్రతిభాపాటవాలను వెలుగులోకి తీసుకురావడానికి ఈ క్రికెట్ పోటీలను



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులకు ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. హైదరాబాద్ వేదికగా జరిగే ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొనే వారికి ఎంట్రి పూర్తి ఉచితమని అన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 30వ తేదీలోగా తమ ఎంట్రీలను పంపించి పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. వివరాలకు సెల్: 8885566588 లో సంప్రదించాలని సూచించారు.

# వ్యాపార సముదాయాలు చిరు వ్యాపారులకు ఉచితంగా ఇవ్వాలి

- దారి మైసమ్మ గుడిలను కుల్చిన వారిపై కేసులు నమ్మేదు చేయాలి
- ఈ నేల 25న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి
- రామగుండంలో బుల్డోజర్ పాలన సాగుతుంది
- రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 20:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల దుకణాల కుల్చి వారి జీవితాలను రోడ్డును పడేసారు... దారి మైసమ్మ గుడులను కుల్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసారు... గత రెండేళ్లుగా రామగుండం లో బుల్డోజర్ పాలన సాగుతుంది... సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలు కుల్చివేత గురైన చిరు వ్యాపారులకు ఉచితంగాఅందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మేదు చేయాలని దినికి పూర్తి బాధ్యులైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే ఈ నేల 25 వ తేదినా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడ్లను ఎవరు కూల్చారు.. ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేపై ఉందని అన్నారు.ఈ ఘటనపై ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక చౌరస్తా, గాంధీ నగర్ ఎన్టీసీసీ ఏరియాలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న దుకాణాలు చిరు వ్యాపారులకు ఉచితంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులు ఎన్నో ఎళ్లుగా ఇక్కడ దుకాణాలు పెట్టుకోని జీవిస్తున్నారని, కూల్చివేతలతో వారు అర్ధికంగా నష్టపోయారని వారికి నష్ట పరిహారం అందించాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా 46 మైసమ్మ గుడులను కల్చివేసినా బాధ్యులపై కేసులు నమ్మేదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైసమ్మ గుడుల నిర్మాణం చేపడుతున్న వారు గుడులను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్ అధికారులతో లీఖీత పూర్వకంగా రాసి ఇవ్వాలని అన్నారు. హిందుత్వ భావజాలంతో ముడిపడి ఉన్న మైసమ్మ దేవాలయాలు ఇబ్బందులు కలిగితే అల్లర్లు గొడువలు జరిగే అవకాశం ఉందన్నారు. చిరు వ్యాపారులకు సింగరేణి దుకణాల సముదాయంలో ఉచితంగా దుకణాలు అందించాలని, దారి మైసమ్మ గుడులను కుల్చివేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేపడుతున్నట్లు చెప్పారు. రామగుండం నియోజకవర్గంలోని చిరు వ్యాపారులకు అందరికీ అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కల్వచర్ల కృషవేణీ, గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత సరోజిని, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, అచ్చే వేణు, జక్కుల తిరుపతి, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, బుర్రి వెంకటేష్, దొమ్మేటి వాసు, ఆర్నపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమ్మెతి, కిరన్ జీ, చింటూ, బచ్చాల రాములు, ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, శాంత, లక్ష్మి, కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో యువకుడి మృతి

- అర్ధరాత్రి బైక్ తో డ్రైనేజీలో పడి దుర్మరణం




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** వేములవాడ శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో తాత్కాలిక కార్మికుడిగా పనిచేస్తున్న పట్టణానికి చెందిన గోవింద్ అభినవ్(25) అనే యువకుడు బుధవారం అర్ధరాత్రి 11.20 ని,, లకు రెండవ బైపాస్ రోడ్డు బతుకమ్మ తెప్ప వద్ద మురికి కాల్వలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. అభినవ్ గత కొంతకాలంగా బద్ది పోచమ్మ ఆలయంలో పనిచేస్తున్నాడు. అర్ధరాత్రి సంగీత నిలయం బైపాస్ నుండి బ్రిడ్జి వైపు వెళ్తుండగా బైక్ అదుపుతప్పి గోడను ఢీ కొట్టి డ్రైనేజీలో పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గురువారం వేకువజామున డ్రైనేజీలో ఓ వ్యక్తి పడినట్లు గుర్తించిన కొందరు హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లిన అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## గోనె కాపు రెడ్డి సంఘం అధ్యక్షునికి ఆత్మీయ సన్మానం



**జగిత్యాల తెలుగు వెలుగు నవంబర్ 20**
రాయికల్ గోనె కాపు సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైనా కుంభాల శ్రీనివాస్ రెడ్డిని పీఆర్టీయు టీఎస్ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు.పూల దండ వేసి సాల్వలతో సన్మానించారు. జిల్లా అధ్యక్షులు ఆనందరావు మాట్లాడుతూ భవిష్యత్ లో మరిన్ని పదవులు పొందాలని అకాంక్షించారు.పీఆర్టీయు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి,సోషల్ పోరం అధ్యక్షులు త్రిలోచనరెడ్డి, మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏవిఎన్ రాజు, పొన్నం రమేష్,గాజంగి రాజేశం, దాసరి రామస్వామీ, లక్కడి రాజారెడ్డి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి, దొంతి సతీష్,బాపు రావు,ఊసకోలా రాము మహేష్, సురేందర్లు పాల్గొన్నారు.

## సనుగుల లో వెలగని వీధి దీపాలు





**చందుర్తి, తెలుగు వెలుగు**
చందుర్తి మండలం సనుగుల గ్రామంలో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ తున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కష్టంగా ఉందని గ్రామా ప్రజలు వాపోతున్నారు. రాత్రి సవ యంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు చెప్పారు. విషపురుగులు ఎక్కువగా గ్రామంలోకి వస్తున్నట్లు చెబుతున్నారు. 2 వారలుగా వీధి దీపాలు వెలగక రాత్రి వెళలో ఇబ్బందులు పడుతున్నమని ప్రజలు వాపోతున్నారు.
ఇప్పటికైనా గ్రామ ప్రత్యేక అధికారి స్పందించి గ్రామంలోని 6,7వార్డులో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ప్రమాదకరంగా నాలా

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్, బతుకమ్మ తెప్ప వద్ద సుభాష్ నగర్ నుండి మూలవాగు బైపాస్ కి వచ్చే వాహనాలతో పాటు, కోరుట్ల రోడ్డు నుండి బ్రిడ్జి వైపు వచ్చే వాహనాలకు నాలా ప్రమాదకరంగా మారింది. నాలాకు రోడ్డు వైపు రక్షణ గోడ లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుకు సమాంతరంగా డ్రైనేజీ ఉండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈనెల 19న అర్ధరాత్రి వేములవాడ పట్టణానికి చెందిన యువకుడు ఇదే నాళాలలో బైక్ తో పడి మృతి చెందడం జరిగింది. రక్షణ గోడ ఉండి ఉంటే చిన్నపాటి గాయాలతో బయటపడేవాడని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మావోయిస్టు నేత హిడ్మాను పట్టుకొని హింసించి చంపారు

- మోడీ, అమిత్ షా దేశంలో హింసాత్మక పాలన చేస్తున్నారు
- మావోయిస్టు నేత హిడ్మా ది బుటకపు ఎన్కౌంటరే
- పోలీసుల పై హత్య నేరం కేసు నమోదు చేయాలి
- తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్



**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 20**
దేశంలో గత ఆరు నెలల నుండి ఆపరేషన్ కగారు పేరుతో బిజెపి ప్రభుత్వం మోదీ అమీత్ షా లాంటి వ్యక్తులు అరాచక పాలన చేస్తూ ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించి మావోయిస్టులను చంపడమే లక్ష్యంగా పెట్టుకొని పాలన కొనసాగిస్తున్నారు ఇది ముమ్మాటికి తప్పేనని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఈరోజు విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ మావోయిస్టు నేత హిడ్మా ది బుటకపు ఎన్కౌంటరే ఎందుకంటే ఒక కేంద్ర కమిటీ సభ్యుడికి తనతో అడివిలో రక్షణగా ఉండవలసిన వారు 28 మంది మావోయిస్టులు విజయవాడ నగరంలో ఒక ఇంట్లో ఎలా దొరుకుతారు అని ప్రశ్నిస్తున్న హిడ్మా తో పాటు అందరు దొరికారు కానీ హిడ్మాను వారి భార్యను మరియు ఇంకో ముగ్గురిని మాత్రమే హింసించి చంపారు ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వమే చీకటి పాలన చేస్తుంటే ఎవరు కాపాడుతారని ఈ సందర్భంగా అడుగుతున్నాను గత మూడు రోజుల కిందట మావోయిస్టు నేత హిడ్మా ను ఎన్కౌంటర్ చేయడం చాలా దురదృష్టకరమని పీడిత ప్రజల కోసం గిరిజన,హరిజనుల కోసం వారికి కనీస కూడు, గుడ్డ,నీడ కావాలని గత 20 సంవత్సరాల నుండి పోరాటం చేస్తుంటే ఆ సమస్యను అమిత్ షా మోడీ లాంటివారు పరిష్కరించకుండా ఆ సమస్యపై పోరాడుతున్న వారిని చంపుతామంటే ఇదేమి పాలన అని అడుగుతున్నాం బిజెపి రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి పొందాలంటే మరో ఉద్యమం దేశంలో వస్తే తప్ప ఈ దేశాన్ని కాపాడుకోలేమని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు హిడ్మా ను కావాలనే పట్టుకొని హింసించి చంపారు,ఇది బిజెపి ప్రభుత్వానికి పీడిత ప్రజల కోసం పనిచేసిన వారిని కాపాడవలసిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఉందని వారు ఒకవైపు లొంగిపోవడానికి వచ్చినా కూడా వారిని చంపడం బిజెపి కిరాతక పాలనకు నిదర్శనమని ఇది దేశ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో మోడీ, అమిత్ షా లాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారు,హిడ్మా ది బూటకపు ఎన్కౌంటర్ గా కోర్టులో సుమోటాగా తీసుకొని ఆయా పోలీసు అధికారుల పై కేసులు నమోదు చేయాలని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్కౌంటర్ చేస్తామని అమిత్ షా లాంటి వారు బహిరంగంగా ప్రకటించడంపై సుప్రీంకోర్టు, హైకోర్టులు సుమోటోగా తీసుకొని వీరిపై కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాము.

## క్రమశిక్షణ, సమగ్రత, అప్రమత్తతతో సంస్థ అభివృద్ధికి పాటుపడాలి

- జనరల్ అసిస్టంట్ ఆఫీసు ఆర్డర్లు అందజేసిన ఓసి3 మేనేజర్ భారత్ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 20:** సింగరేణి సంస్థ ఆర్జి 2 ఏరియా ఓసి3 లో పనిచేస్తున్న ఐదుగురు ఫిమేల్ బదిలీ వర్కర్ లకు గురువారం ఓసి3 గని మేనేజర్ కార్యలయం నందు మేనేజర్ భారత్ కుమార్, పిట్ సెక్రెటరీ మహేందర్, సంక్షేమ అధికారులు సాయికృష్ణ, అజీజ్ జనరల్ అసిస్టంట్ గా పదోన్నతి పొందిన సందర్భంగా వారికి ఆఫీసు ఆర్డర్లు అందించి అభినందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుత సిఎండి ఎన్.బలరాం ఆదేశాల మేరకు సంస్థ విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం గత సంవత్సరం అండర్గ్రౌండ్ లో 190, సర్ఫేస్ లో 240 పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టంట్ గా పదోన్నతి కల్పించి ఊతార్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా ఆర్జి2 ఏరియా ఓసి3 నందు పని చేస్తున్న '5' ఫిమేల్ బదిలీ వర్కర్ లకు జనరల్ అసిస్టంట్ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందడం చాలా అదృష్టం అని, గతంలో జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందడానికి దాదాపు 8సంవత్సరాలు వేచి చూసేవారని, ఇప్పుడు ఒక సంవత్సరంలోనే జనరల్ అసిస్టెంట్ గా సంస్థ పదోన్నతి కల్పిస్తుందని అన్నారు. క్రమశిక్షణతో, నిబద్ధత, సమగ్రత, అప్రమత్తతతో, ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ పురోగతికి పాటుపడాలని సూచించారు. అంతర్గతంగా వచ్చే అవకాశాలను సద్వినియోగ పరుచుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, తద్వారా కుటుంబంలో కూడా ఆర్థికంగా సామాజికంగా స్థిరత్వం పొందాలని హితవు పలికారు. పదోన్నతి నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగులు మాట్లాడుతూ కారుణ్య నియామకాల్లో భాగంగా సంస్థలో ఉద్యోగంలో చేరి, ఒక సంవత్సరంలోనే జనరల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందినందుకు చాలా సంతోషంగా ఉందని, సంస్థ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, మన సంస్థ సిఎండి ఎన్.బలరాం, ఆర్జి2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, ఉత్తర్వులు అందజేసిన ఓసి3 మేనేజర్ భారత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి









**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 20**
టీపీటీఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు -మర్రి అవినాష్ విద్యారంగ సమస్యలు,ఉపాధ్యాయుల సమస్యల సేకరణలో భాగంగా టిపిటిఎఫ్ జమ్మికుంట, ఇల్లందకుంట మండల శాఖలు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వం సేకరించారు. బీఈడీ.టిటిసి చేసిన తర్వాత డీఎస్సీలో పాసై అనేక సంవత్సరాలు గడిచిన తర్వాత టెట్ రాయమనడం అనేది సరైన విధానం కాదని, దాని నుండి సీనియర్ ఉపాధ్యాయులను మినహాయించాలని . విద్యారంగా సమస్యలను ఉపాధ్యాయుల సమస్యలను పక్క తోవ పట్టించడానికె ప్రభుత్వాలు టెట్ తీసుకొస్తున్నాయని. ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలలో ఎలాంటి మార్పులు కనిపించడం లేదని అనేక వ్యత్యాసాలతో పలు యాజమాన్యాలలో వివిధ పేర్లతో చలామణి అవుతున్నా అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలన్నిటిని ఒకే గొడుగు కిందికి చేర్చి కామన్ స్కూల్ విధానం, శాస్త్రీయ విద్యా విధానం కొరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ మర్రి అవినాష్ పిలుపునిచ్చారు. ఐదు డిఏ లు పెండింగ్ లో ఉన్నాయి. పి ఆర్ సి ని వెంటనే అమలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంలో పాత ప్రభుత్వాలు చేసిన విధ్వంసాలను సరి చేయవలసింది పోయి కొత్త ప్రభుత్వం మరిన్ని కొత్త సమస్యలను కొని తెచ్చిపెడుతుంది. పాఠశాలల ను పర్యవేక్షణ చేయడానికి ఉపాధ్యాయ బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారి పోయే ప్రమాదం ఉంది కావున వాటిని వెంటనే రద్దు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీపీటీఫ్ సీనియర్ నాయకులు శ్రీ గుంటి ఎల్లయ్య, శీలం సారభద్రస్వామి జమ్మికుంట మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండపాక తిరుపతి, పాక కుమారస్వామి వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ,

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం నవంబర్ 21 2025

# ఒంటరిగా బస్టాండ్ కు వచ్చి బిఆర్ఎస్ నాయకులకు ప్రతి సవాలు విసిరిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

» 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**





గన్మెన్లు లేకుండా ఒంటరిగా బస్టాండుకు రా సవాలు విసిరిన బిఆర్ఎస్ నేతలకు గురువారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఒంటరిగా హనుమకొండ బస్టాండ్ చేరుకొని ప్రతి సవాల్ విసిరారు. నగర శివారులో గన్మెన్లను వదిలేసి వేరే వాహనాల్లో ఎక్కి సెటిల్మెంట్లు చేసే నాయకులు మీరు అని, మేము కాదని, ప్రజల కోసం గన్మెన్లను కూడా వదిలేసి మీరు ఇచ్చిన సవాల్కి ప్రతిస్పందిస్తూ ఒంటరిగా హనుమకొండ బస్టాండ్ కి వచ్చిన మా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజల్లో ఉన్న ప్రజా నాయకుడని, గన్మెన్లు అవసరం లేదని, ప్రజల కోసం పోరాడే నాయకునికి రౌడీషీటర్లు అవసరం లేదని, ప్రజల కోసం పనిచేసే నాయకునికి లాఫింగ్, గ్రూప్స్ అక్కర్లేదని, మా నాయకుడు నాయిని రాజేందర్ రెడ్డి నిత్యం ప్రజల్లో ఉన్న వ్యక్తి అని, నియోజవర్గ ప్రజల కోసం తన సొంత కార్యాలు కూడా లెక్కచేయకుండా ప్రజల్లో ఉంటున్నాడని, ఇలాంటి నాయకుని పై విమర్శల ఖబర్దార్ టిఆర్ఎస్ నాయకుల్లారా..! మా ఎమ్మెల్యే పై గాని, మా కాంగ్రెస్ పార్టీ పై గాని, మా నాయకుల పై గానీ విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి

» ఫాతిమా బ్రిడ్జి గుంతల మరమ్మత్తులపై వేగంగా స్పందించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాజీపేట వంతెన ఫాతిమా బ్రిడ్జి పై గుంతలు ఏర్పడి ప్రజలు చాలా ఇబ్బందికరంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానికులు ఫిర్యాదు చేయగా.., వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆర్ అండ్ బి శాఖ వారితో అత్యవసర సమావేశం నిర్వహించి కాజీపేట వంతెన పై 24 గంటల్లో ఎలాంటి గుంతలు లేకుండా ఉండాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా 63 డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. కాజీపేట ఫాతిమా బ్రిడ్జి అతి త్వరలో నూతనంగా నిర్మించే బ్రిడ్జి కూడా ప్రారంభోత్సవానికి దగ్గరగా ఉన్నదని, ముందుగా ఉన్న బ్రిడ్జిపై మరమత్తుల పనులు అతివేగంగా ఎమ్మెల్యే రేపటికల్లా చేయిస్తారని ప్రజలకు మాటిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**



హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 11 మందికి రూ. 6 లక్షల 25 వేల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి నిజమైన వరమని చెప్పారు. ఎన్నో వేలాది పేద-మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయనిధి అండగా నిలుస్తోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సీఎం సహాయము అందేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసినందుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

»వ్యక్తిగత హాజరు తో పూర్తయిన లాంఛనం
»జగన్ రాకతో అభిమానుల హల్‌చల్

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్ 20**

అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదు. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013
సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

# నవంబర్ 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

▪ ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య
▪ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చైర్మన్ మోషన్ ఐఐటీ నీట్ కాలేజ్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**



హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కావున ఈ మంచి అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టాలెంట్ టెస్ట్ రిజిస్ట్రేషన్ కోసం 9703000850 /851/852 సెల్ నెంబర్లకు గాను మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ నయీమ్ నగర్, హన్మకొండ నందు సంప్రదించగలరని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు, రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్, రావుల రవీందర్, ఒంటెరు మనోహర్, బోడ సంతోష్, జి. అనిల్, రంజిత్, కాలేజీ సిబ్బంది లక్ష్మణ్, మౌనిక, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

» కీలక వంతెనలకు రూ. 9 కోట్ల 32 లక్షలకు శంకుస్థాపన

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**





తొర్రూరు మండలంలో చెర్లపాలెం, కంఠాయపాలెం గ్రామాల్లో గ్రామీణ రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన భారీ ప్రణాళికలో భాగంగా.., పి ఎం జి ఎస్ వై పథకం కింద ఆమోదమైన వంతెన నిర్మాణా పనులకు స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యం లోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మా అమ్మమ్మగారి ఊరు కంఠాయపాలెం రావడం మీ అందరిని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎంపీ గా ఇక్కడ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం నా అదృష్టంగా భావిస్తునాని అన్నారు. గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. వరంగల్ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 6 కోట్ల రూపాయలను మంజూరు చేశారన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఇప్పుడు ఒక తల్లి ఒడిలో ఉన్నట్టు సురక్షితంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఒక్కో కార్యకర్త ఒక్కో సైనికులు గా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీ-పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నియోజకవర్గ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, పార్టీ శ్రేణులు, తదితరులు, పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

» వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, నవంబర్ 20**



డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణకై చేపట్టిన చర్యల్లో భాగంగా, మత్తు పదార్థాల వినియోగించే వారితో పాటు, వీటిని విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, అలాగే యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని తెలిపే విధంగా డ్రగ్స్ కంట్రోల్ టీం అధ్వర్యంలో సే నో టూ డ్రగ్స్ నినాదంతో రూపొందించిన ప్రచార గోడ పత్రికలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం అధికారులతో కలసి కమిషనరేట్ కార్యాలయములో అవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగంతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, యువత భవితవ్యాన్ని కాపాడుకోవడం మనందరి ప్రధాన కర్తవ్యమని, మత్తు పదార్థాల నియంత్రణలో ప్రజలు సైతం పరోక్షంగా తమ వంతు సహకారాన్ని అందించాల్సి వుంటుందని. ఇందుకోసం ఎవరైన మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాలకు పాల్పడితే తక్షణమే 8712584473, 8712685299 నంబర్లకు సమచారం అందించి డ్రగ్స్ రహిత సమాజంకై మీరు భాగస్వాములు కావాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డిపిపి రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి, ఆర్.ఐ శివకేశవులు, ఇన్స్‌స్పెక్టర్ సతీష్, ఆర్.ఎస్.ఐలు పూర్ణచందర్ రెడ్డి, మనోజ్ రెడ్డి,నాగరాజు, ర్యాపిడో సంస్థ ప్రతినిధులు దర్గారావు,సందీప్ పాల్గొన్నారు.

# సిగాచి మృతుల కుటుంబాలకు ధోకా వారికి ఇస్తాన్న కోటి పరిహారం ఏమైంది

»డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వకుండా కాలయాపన
»తక్షణం ఆదుకోవాలంటూ సిఎంకు హరీష్ రావు లేఖ

**తెలుగు వెలుగు హైదరాబాద్,నవంబర్ 20 :**

సిగాచి బాధితులకు ఇస్తామన్న కోటి పరిహారం హామీ ఏమైందని ప్రశ్నిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నాలుగు నెలలు గడిచినా సిగాచి బాధితులకు పరిహారం అందకపోవడంతో.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఇచ్చింది 26 లక్షలే.. ప్రభుత్వం బాకీ పడింది 74 లక్షలు.. ఇది ముఖ్యమంత్రి మాట తప్పడం కాదా? అని హరీశ్ రావు నిలదీశారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ డబ్బులను కూడా ప్రభుత్వం ఇప్పించే నష్టపరిహారంలో చూపించడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గారు నిస్సిగ్గుగా బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం అని ప్రకటించడం అత్యంత శోచనీయం అన్నారు.. చికిత్స ఖర్చులను పరిహారంలో కోత విధించడం అమానవీయం. ఆచూకీ దొరకని 8 మందికి డెత్ సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం దుర్మార్గం. సిగాచి యాజమాన్యానికి అధికారులు ఏజెంట్లుగా మారారు. బాధితులను చీదరించుకోవడం దారుణం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కేంద్రం ప్రకటించిన రూ. 2 లక్షలు ఇప్పించే సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? హైకోర్టు మొట్టికాయలు వేసినా యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదు? తక్షణమే కోటి పరిహారం చెల్లించాలి.. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తాం అని హరీశ్ రావు హెచ్చరించారు. పరిహారం కోసం బాధితుల చెప్పులు అరిగేలా తిరుగుతున్నా.. పాలకుల మనసు కరగడం లేదు. సిట్ వేయరు.. అరెస్టులు చేయరు.. నిస్సిగ్గుగా సిగాచి
యాజమాన్యాన్ని కాపాడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వారికి న్యాయం చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని 'సిగాచి' పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి, నాలుగు నెలలు గడిచింది. 54 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్న నాటి దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతున్నది. ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు నడి రోడ్డున పడి కన్నీరు మున్నీరవుతున్నాయి. సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మీరు, మీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ప్రమాదం జరిగిన జూన్ 30న మీరు స్వయంగా వచ్చి, మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందిస్తామని ఘనంగా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మీడియా సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ నిజానికి ఏం జరిగింది? పరిహారాన్ని పరిహాసంగా మార్చారు. నాలుగు నెలలు గడిచినా పరిహారం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. డెత్ సర్టిఫికెట్ లేక ఆ కుటుంబాలకు బీమా డబ్బులు రాక, పరిహారం అందక నరకం అనుభవిస్తున్నారు. నిబంధనల పేరు చెప్పి, ఆచూకి దొరకని వారిని మృతులుగా పరిగణించడానికి 7 ఏళ్లు వేచి చూడమనడం మానవత్వం అనిపించుకుంటుందా? అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పటికీ బాధితులకు అందలేదు. కేంద్రంతో మాట్లాడి ఆ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

# ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

»శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

**తెలుగు వెలుగు న్యూఢిల్లీ,నవంబర్ 20**

ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. గురువారం శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఏ కి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో ముష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456